# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : గూడూరు జనార్థన్ రెడ్డి

తెలంగాణ | మంగళవారం, 13 - ఆగష్టు - 2024 | సంపుటి : 16 | సంచిక : 19 | పేజీలు 08 | వెల : 6/-


# జీవో 33పై వివరణ ఇవ్వండి..

## ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

రాష్ట్ర వ్యాప్తంగా వైద్య కళాశాలల్లో మెడికల్, డెంటల్ కోర్సుల్లో అడ్మిషన్లకు స్థానికత వివాదం మళ్లీ హైకోర్టుకు చేరింది. స్థానికతకు సంబంధించి మెడికల్, డెంటల్ కోర్సుల అడ్మిషన్ల నిబంధనలను సవరిస్తూ జులై 19న ప్రభుత్వం జారీ చేసిన జీవోను సవాలు చేస్తూ పలువురు హైకోర్టును ఆశ్రయించారు. వీటిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే, జస్టిస్ జె.శ్రీనివాసరావులతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. గతేడాది ఇదే హైకోర్టు వెలువరించిన తీర్పునకు విరుద్ధంగా ప్రభుత్వం నిబంధనలను సవరిస్తూ జీవో తీసుకువచ్చిందని పిటిషనర్ల తరపు న్యాయవాదులు కోర్టుకు వెల్లడించారు. ప్రస్తుత నిబంధన ప్రకారం ఆడ్మిషన్‌కు ముందు వరుసగా నాలుగేళ్లు తెలంగాణలో చదివి ఉండాలని నిబంధన తీసుకువచ్చారన్నారు. గతంలో 10వ తరగతి వరకు చదివి తల్లిదండ్రుల ఉద్యోగ, ఇతరత్రా ఇతర ప్రాంతాలకు వెళ్లిన సంద ర్భాల్లో ఇక్కడ శాశ్వత నివాసానికి సంబంధించి ఎమ్మార్వో ధ్రువీకరణ పత్రం సమర్పించాలని ఈ హైకోర్టు తీర్పు వెలువరించిందన్నారు. దాని ప్రకారం గతేడాది అడ్మిషన్లు జరిగాయని వెల్లడించారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నిబంధనల సవరణ వల్ల స్థానికులకే తీవ్ర నష్టం వాటిల్లుతోందని పిటిషనర్ల తరపు న్యాయవాదులు కోర్టు వెల్లడి చేశారు. మెడికల్, డెంటల్ కోర్సుల్లో అడ్మిషన్ల నిమిత్తం దరఖాస్తు చేసుకోవడానికి మంగళవారం చివరి రోజు అని అత్యవసరంగా విచారణ చేపట్టాలని కోరారు. వాదనలను విన్న ధర్మాసనం ప్రతివాదుల వాదన వినకుండా ఉత్తర్వులు ఇవ్వలేమని పేర్కొంది. ప్రతివాదులైన వైద్యఆరోగ్యశాఖ ముఖ్యకార్యదర్శి, కాళోజీ నారాయణరావు యూనివర్సిటీ, ఎన్టీఏలకు నోటీసులు జారీ చేస్తూ విచారణను 14వ తేదీకి వాయిదా వేసింది. జీవో 33పై వివరణ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో 33పై ఇటీవలే బిఆర్ఎస్ నేతలు హరీశ్‌రావు, కెటిఆర్ స్పందించారు. ప్రభుత్వ ఉత్తర్వులు 33 సంబంధించి తల్లిదండ్రులు, విద్యార్థులు ఎలాంటి ఆందోళన చెందవద్దని హరీశ్‌రావు పేర్కొన్నారు. వైద్యవిద్య కళాశాలల్లో అడ్మిషన్ల కోసం స్థానికత నిర్ధారించుకోడానికి ప్రభుత్వం కొత్త సమగ్ర విధానం రూపొందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర విద్యార్థులకు వైద్య సీట్లల్లో అన్యాయం చేస్తారా అని కెటిఆర్ ప్రశ్నించారు. స్థానికత విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న తీరు అనుమానాస్పదంగా ఉందని ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో 33 ప్రకారం నిర్దేశించిన స్థానికతలోని అంశాలు వేలితో విద్యార్థుల కళ్లను పొడిచినట్లే ఉన్నాయని విమర్శించారు.




# 10 రోజులైనా 'సుంకిశాల'పై చర్యలేవి?

## 'మేఘా'పై ఎందుకు మెతక వైఖరి

## అసలు మీ తెలంగాణ కాంగ్రెస్ ఉద్దేశమేంటి?

## రాహుల్‌గాంధీని ప్రశ్నించిన కేటీఆర్

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

సుంకిశాల గోడ కూలిన ఘటనపై కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. ప్రమాదం జరిగి 10 రోజులు కావొస్తున్నా ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రమాదానికి కాంట్రాక్టు సంస్థే కారణమైతే దాన్ని బ్లాక్‌లిస్ట్‌లో పెట్టి, ప్రమాదంపై జ్యుడీషియల్ విచారణ వేయాలని ఇప్పటికే కోరినట్టు వెల్లడించారు. ప్రమాదానికి కారణమైన కాంట్రాక్ట్ ఏజెన్సీ మేఘా ఇంజినీరింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్‌పై ఎందుకు చర్యలు తీసుకోవటం లేదని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీని ఎక్స్ వేదికగా ప్రశ్నించారు. తెలంగాణలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కాంట్రాక్ట్ సంస్థ పట్ల ఎందుకంత మెతక వైఖరి ప్రదర్శిస్తుందో సమాధానం చెప్పాలని నిలదీశారు.



### ఇంజినీర్ల వివరణ కోరిన ఎండీ

సుంకిశాల ఘటనతో జలమండలి మేల్కొ న్నది. సంస్థ ఈడీ డాక్టర్ ఎం సత్యనారాయణ, ఈఎన్సీ వీఎల్ ప్రవీణ్‌కుమార్, ప్రాజెక్టు డైరెక్టర్ సుదర్శన్‌తో కమిటీ వేస్తూ ఎండీ అశోక్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. నిర్లక్ష్యంగా అధికారులను ప్రాథమికంగా గుర్తించి నోటీసులు జారీ చేశారు. ఘటనకు తమదే బాధ్యత అని ఏజెన్సీ చెప్పినప్పటికీ.. కమిటీ నివేదిక అంటూ సదరు కాంట్రాక్టర్‌పై చర్యల విషయంలో తాత్సరం చేస్తుండడం విమర్శలకు తావిస్తున్నది.

### సీసీ కెమెరాల ఏర్పాటుకు సన్నాహాలు

సుంకిశాల ప్రాజెక్టు నిర్మాణం, ప్రమాద

మిగతా 7లో..



# హ్యుందాయ్ మెగా అడుగులు

## హైదరాబాద్‌లోని హ్యుందారు ఇంజినీరింగ్ సెంటర్ ఆధునీకరణ

## సీఎం రేవంత్‌తో ఆ సంస్థ ప్రతినిధులు భేటీ

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

తెలంగాణకు పెట్టుబడుల సాధనే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ని దక్షిణ కొరియాలో పర్యటిస్తోంది. ఇందులో భాగంగా సిఎం రేవంత్‌రెడ్డి, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు సియోల్లో హ్యుందాయ్ మోటార్ కంపెనీ అధికారులతో సోమవారం సమావేశమయ్యారు. ఈ నేపథ్యంలోనే దక్షిణ కొరియా ఆటోమొబైల్ దిగ్గజం హ్యుందాయ్ భారతీయ విభాగమైన హ్యుందాయ్ మోటార్ ఇండియా ఇంజనీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ (హెచ్ఎంఐఈ) ద్వారా తెలంగాణలో కారు మెగా టెస్ట్ సెంటర్‌ను స్థాపించాలని ప్రణాళికలు రచిస్తోంది. మెగా టెస్ట్ సెంటర్‌లో ఆటోమేటి వ్ టెస్ట్ ట్రాక్ సదుపాయంతో పాటు ఆధునిక టెస్ట్ కార్ల త యారీ సౌకర్యం (ఈవీలు) కూడా ఉంటాయి. అలాగే హై దరాబాద్‌లో ఉన్న ఇంజనీరింగ్ కేంద్రం పునరుద్ధరణ, ఆ ధునీకరణ, విస్తరణ ద్వారా హెచ్ఎంఐఈ భారతదేశం స హా ఆసియా పసిఫిక్ ప్రాంతంలో మరింత ఉపాధిని కల్పించనుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబులతో చర్చల అనంతరం హెచ్ఎంఐఈ ప్రతినిధులు మాట్లాడుతూ భారతదేశం తమకు చాలా ముఖ్యమైన మార్కెట్ అని, భారతీయ వినియోదారుల కోసం బెంచ్‌మార్క్ సెట్టింగ్ ఉత్పత్తులు, సాంకేతికత అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని వారు తెలిపారు. ఆధునిక పరీక్షా సౌకర్యాలు అభివృద్ధి చేసేందుకు తమకు అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హెచ్ఎంఐఈ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. సిఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ ప్ర పంచ దిగ్గజ కంపెనీల నుంచి పెట్టుబడులను తెలంగాణ లో పెట్టించేందుకు తమ ప్రభుత్వం దృష్టి సారించిందన్నా రు. హ్యుందాయ్ మోటార్ కంపెనీ తన అనుబం ధ సంస్థ హెచ్ఎంఐఈ ద్వారా తెలంగాణలో కార్ టెస్టింగ్ సదుపాయం నెలకొల్పేందుకు పెట్టుబడులు పెట్టాలని ప్రణాళిక రచిస్తోందన్నారు. రాష్ట్రం అనుసరిస్తున్న పారిశ్రామిక స్నే హపూర్వక విధానాలు, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాల ఏర్పాటు, ఆటంకాలు లేని అనుమతుల వ్యవస్థతో ప్రగతిశీల, భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని తెలంగాణలో వ్యాపారం చేసేందుకు హెచ్ఎంఐఈ వంటి అత్యున్నత కంపెనీలు ముందుకు వస్తున్నాయని సిఎం రేవంత్ తెలిపారు. హెచ్ఎంఐఈ మెగా టెస్ట్ సెంటర్ సమీపంలోని సౌకర్యాలు ఇతర అనుబంధ సంస్థలు, సరఫరాదారులను ఆకర్షించే అవకాశం ఉందని, ఇది ప్రత్యక్షంగా, పరోక్షంగా భారీగా ఉపాధి అవకాశాలు కల్పించేందుకు దోహదపడుతుందని ఆయన తెలిపారు.

### త్వరలోనే తెలంగాణలో పర్యటించేందుకు ఎల్ఎస్ కార్ప్ సుముఖత

తెలంగాణకు పెట్టుబడులు రాబట్టడమే లక్ష్యంగా విదేశీ పర్యటనకు వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం సౌత్ కొరియాలో బిజీ బిజీగా గడుపుతోంది. అమెరికా పర్యటనను విజయవంతంగా ముంగించుకొని దక్షిణ కోరియా చేరుకున్న ముఖ్యమంత్రి బృందం సోమవారం సియోల్ లో వివిధ సంస్థల ప్రతినిధులతో భేటీ అయ్యారు. ఈ క్రమంలో కొరియాలోని అతిపెద్ద పారిశ్రామిక సమ్మేళనాల్లో ఒకటైన ఎల్ఎస్ కార్ప్ (గతంలో ఎల్‌జీ గ్రూప్‌లో భాగస్వామి) చైర్మన్ కూ జా యన్ తో పాటు ఆ సంస్థ ప్రతినిధులతో భేటీ అయ్యారు. రాష్ట్రంలో విద్యుత్ కేబుల్, గ్యాస్, ఇంధన, బ్యాటరీల ఉత్పత్తిలో పెట్టుబడులపై చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఆహ్వానం మేరకు త్వరలో తెలంగాణలో పర్యటించేందుకు వారు సుముఖత వ్యక్తం చేసినట్టు ట్విట్టర్ వేదికగా సిఎంఓ తెలిపింది. కొరియా బిజినెస్ రౌండ్‌టేబుల్ సమావేశంలో కొరియా పెడరేషన్ ఆఫ్ టెక్స్‌టైల్ ఇండస్ట్రీ (కేఓఎఫ్ఓటీఐ) నిర్వహించిన బిజినెస్ రౌండ్ టేండ్ సమావేశానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం హాజరైంది. ఈ సందర్భంగా వరంగల్ మెగా టెక్స్ టైల్ పార్క్ లో పెట్టుబడులకు అనువైన గమ్యస్థానం అని ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని సిఎం ఆహ్వానించారు. సిఎం ఆహ్వానంపై యంగ్ గోన్ చైర్మన్ కిహాక్ సంగ్, కేఓఎఫ్ఓటీఐ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ సోయంగ్ జూతో పాటు 25 ప్రధానమైన టెక్స్‌టైల్ కంపెనీలకు చెందిన అగ్ర నాయకులు ఉత్సాహంతో ప్రతి స్పందించారు. ఈ సమావేశంతో టెక్స్‌టైల్ రంగంలో వరంగల్ తో పాటు తెలంగాణలోని మిగిలిన ప్రాంతాలకు మరిన్ని పెట్టుబడులు ఆకర్శిస్తుందని అంచనా వేస్తున్నారు. ఇందుకు అవసరమైన చర్యలు వేగవంతంగా తీసుకునేలా మంత్రి శ్రీధర్ బాబు, అధికారులు కలిసి ఓ టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేయబోతున్నట్టు సిఎంఓ ట్వీట్‌లో పేర్కొంది.

# కవితకు బెయిల్ నిరాకరణ

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

ఢిల్లీ మద్యం పాలసీ కేసులో అరెస్టై తీహార్ జైల్లో ఉన్న బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. కవితకు మధ్యంతర బెయిల్ ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ఈ కేసుపై జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ విశ్వనాథ్ ధర్మాసనం విచారణ జరిపింది. ఈ నెల 20న విచారణ జరుపుతామని జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథన్ ధర్మాసనం వెల్లడించింది. సిబిఐ, ఇడి కేసులలో బెయిల్ ఇవ్వాలని కవిత పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఢిల్లీ హైకోర్టు తీర్పును కవిత సవాల్ చేశారు. మార్చి 15న కవితను ఇడి అరెస్టు చేయగా, ఏప్రిల్ 11న సిబిఐ అరెస్ట్ చేసింది. ఇక కవిత తరుపున న్యాయవాది ముకుల్ రోహత్గి వాదనలు వినిపించారు. 5 నెలల నుంచి ఆమె జైల్లో ఉన్నారు. 463 మంది సాక్షులను విచారించామని ధర్మాసనం పేర్కొంది. కాగా ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో అరెస్టయి తిహార్ జైలులో ఉన్న బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవిత బెయిల్‌పై ఆశలు పెట్టుకున్నారు. ఇప్పటికే కవితకు ట్రయల్ కోర్టు, ఢిల్లీ హై కోర్టు బెయిల్ నిరాకరించాయి. దీంతో ఆమె ఆశలన్నీ సుప్రీంకోర్టు పైనే పెట్టుకున్నారు. సోమవారం తనకు బెయిల్ వస్తుందని ఆమె భావించినట్టు సమాచారం. తనపై ఇడి, సిబిఐలు నమోదు చేసిన కేసుల్లో బెయిల్ ఇవ్వాలని కోరుతూ కవిత ఈ నెల 8న సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తనకు బెయిల్ ఇవ్వడానికి నిరాకరిస్తూ ఢిల్లీ హైకోర్టు జూలై 1న ఇచ్చిన తీర్పును సవాల్ చేశారు. సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ (క్రిమినల్) దాఖలు చేశారు. అక్కడ కూడా వాయిదా పడింది.



ఇక బెయిల్ కోసం మరో వారం పాటు కవిత వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది. అప్పుడైనా బెయిల్ వస్తుందో రాదో వేచి చూడాల్సి ఉంది. ప్రస్తుతం కవిత తీహార్ జైల్లో ఉన్నారు. ఆమెను బయటకు తీసుకొచ్చేందుకు ఆమె కుటుంబం తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. ఈ క్రమంలోనే ఆమె సోదరుడు, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, మాజీ మంత్రి హరీష్ రావు ఇటీవలే ఢిల్లీకి వెళ్లారు. ఆ సమయంలో వారిద్దరూ కవితకు బెయిల్ అంశంపై చర్చించారని జోరుగా ప్రచారం సాగింది. ఎన్నో ఆశలు పెట్టుకున్నప్పటికీ కోర్టులో నిరాశే ఎదురవ్వడం గమనార్హం. ఢిల్లీ హైకోర్టులో ఢిల్లీ మద్యం పాలసీ కేసులో దర్యాప్తు సంస్థలు దాఖలు చేసిన చార్జ్‌షీట్‌లో

మిగతా 7లో..

TIMES OF VARTHA (13-08-24)M_times of varha main (13-2).qxd 8/13/2024 6:44 AM Page 2





## మహానందీశ్వరాలయంలో అన్నదానం



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ మండలంలోని పెగడాపల్లి గ్రామ శివారులో గలమహనందీశ్వరాలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శ్రావణ సోమ వారం పురస్కరి ంచుకొని పెద్ద ఎత్తున భక్తులు తెల్ల వారు జాము నుండి ఆలయానికి విచ్చేసి స్వామి వారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు చేపట్టి, నైవేద్యం సమర్పించారు. వచ్చిన భక్తులకు ఆలయ నిర్వాహకులు స్వామివారి తీర్థ ప్రసాదాలను పంచి పెట్టారు. ప్రతి సంవత్సరం లాగానే ఈ శ్రావణమాసం సోమవారం పెగడాపల్లి గ్రామస్తులు కార్గం సాయిరెడ్డి ఆధ్వర్యంలో ఆలయానికి విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

## ఎమ్మెల్యే ఆకస్మిక పర్యటన..





టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

మాజీ మంత్రి, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి బోధన్ పట్టణంలో సోమవారం ఆకస్మికంగా పర్యటించారు. పట్టణంలోని శక్కర్ నగర్‌లో గల బస్తీ దవఖానాను పరిశీలించారు. అనంతరం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కౌన్సిలర్ తూము శరత్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. పట్టణంలోని ఆచన్ పల్లి నుండి శక్కర్ నగర్ వరకు ఉన్న సిసి డ్రైనేజ్ నుండి మురికి నీరు రోడ్డు పైకి రాకుండా పైప్ లైన్ వేయడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం పేరుకే బస్తీ దావఖాణాలు ఏర్పాటు చేసిందని కానీ రోగులకు తగిన వైద్యం అందించలేదని ఆరోపించారు. బస్తీ దవఖానాలో సరైన వసతులు కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. పట్టణంలోని ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో వైద్యుల నియామకానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వర్షాకాలం దృష్ట్యా విష జ్వరాలు ప్రభలే అవకాశం ఉందని, వైద్యులు చికిత్సకు వచ్చే రోగులకు ఎక్కువ మోతాదు డోస్ ఇవ్వకుండా సరైన వైద్యం అందించాలని సూచించారు. పట్టణంలో రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చి వేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం రాకాసిపెట్ లోగల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ అంబదాస్ రాజేశ్వర్, మున్సిపల్ కమిషనర్ వెంకటనారాయణ, తహసీల్దార్ విఠల్, ఏసీపీ శ్రీనివాస్, పిసిసి డెలిగేట్ గంగా శంకర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు పాషా, నాగేశ్వర్ రావు, సీనియర్ నాయకులు దాము, కౌన్సిలర్లు మీరు సత్యం, శ్రీకాంత్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## డిఈఓ, డివైఎస్ఓను కలిసిన ఎస్జిఎఫ్ కార్యదర్శి నాగమణి

### క్రీడా పోటీల నిర్వహణలో ఎటువంటి అవకతవకలు జరగకుండా పారదర్శకంగా ఉండాలి

### కచ్చితంగా మండల స్థాయి క్రీడలు నిర్వహించి జిల్లా స్థాయికి పంపాలి

### జిల్లా విద్యాశాఖ అధికారి దుర్గాప్రసాద్ ఆదేశం





టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

2024 నుంచి 2026 రెండు విద్యా సంవత్సరాలకు గాను స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా నూతనంగా నియమితులైన ఫిజికల్ డైరెక్టర్ ఎం. నాగమణి జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్. వీ. దుర్గాప్రసాద్ ను, జిల్లా యువజన క్రీడల అధికారి జే. ముత్తెన్న ను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శాలువా, పుష్పగుచ్చంతో వారిని సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా డీఈవో దుర్గాప్రసాద్ మాట్లాడుతూ క్రీడా పోటీల్లో ఎటువంటి అవకతవకలు జరగకుండా పారదర్శకంగా నిర్వహించాలని, మండల స్థాయి పోటీలు కచ్చితంగా నిర్వహించి జిల్లా సాయి పోటీలకు పంపాలని నూతనంగా నియమితులైన జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అంతర్ పాఠశాలల క్రీడల నిర్వహణ కార్యదర్శి ఎం. నాగమణికి ఆదేశించారు. అనంతరం నాగమణి మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి మండలంలో టోర్నమెంట్లు నిర్వహించేటట్లు కార్యచరణలు రూపొందించి మండల, జిల్లా స్థాయి ఎంపికలు పారదర్శకంగా నిర్వహిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో టిజిపేట అధ్యక్షుడు బద్దం గోపి రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు ఇందిరా, భారతి తదితరులు పాల్గొన్నారు.

## తొర్లికొండ జడ్పిహెచ్ఎస్‌కు రూ.8వేల విలువ గల మెటీరియల్ అందజేత



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

నిజామాబాద్ జిల్లాలోని తొర్లికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రూ. 8,000ల విలువ గల స్పోర్ట్స్ మెటీరియల్ ను అందజేశారు. జిల్లా పరిషత్ హై స్కూల్ తొర్లికొండ పాఠశాలలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో పాఠశాల పూర్వ విద్యార్థి, తొర్లికొండ గ్రామస్తులు, బీజేవైఎం జక్రాన్ పల్లి అధ్యక్షుడు బొజ్జ సంజీవ్ గౌడ్ పాఠశాలకు రూ.8000/-ల విలువగల క్రీడ దుస్తులు, సాఫ్ట్ బాల్ మెటీరియల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జక్రాన్ పల్లి మండల విద్యాధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, తొర్లికొండ గ్రామ స్పెషల్ ఆఫీసర్ ఎం. శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం, ఫిజికల్ డైరెక్టర్ మర్కంటి గంగా మోహన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా దాతలుగా ముందుకు వచ్చిన బొజ్జ సంజీవ్ గౌడ్ కు పాఠశాల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# నిజామాబాద్ జిల్లా కేంద్రంలో జాతీయతను చాటే విధంగా తిరంగా ర్యాలీ

### నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ గుప్త



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

జాతీయత దేశభక్తి ఐక్యతను చాటి చెప్పే విధంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలో భారీ ఎత్తున స్థిరంగా ర్యాలీ నిర్వహించినట్లు నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. భారతీయ జనతా పార్టీ ఇందూర్ అర్బన్ శాఖ ఆధ్వర్యంలో గాంధీ చౌరస్తా నుంచి ఎన్టీఆర్ చౌరస్తా వరకు భారీ తిరంగా ర్యాలీ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా హాజరయ్యారు. బిజెపి నాయకులు, కార్యకర్తలు యువత విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని గుండెల నిండా దేశభక్తితో భారత్ మాతాకీ జై అంటు నినాదాలతో ఇందూర్ నగరం హొరెత్తింది. అనంతరం ఎన్టీఆర్ చౌరస్తాలో సామూహిక జాతీయ గీతలాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు భారతదేశ స్వతంత్ర సంగ్రామంలో తల్లి భారతవని దాస్య సంకెళ్లు తెంచడానికి ఎందరో వీరులు తమ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా ప్రాణాలు అర్పించడం జరిగిందని, వారి ఆత్మ బలిధానాల కారణంగా మనం ఈ రోజు స్వేచ్ఛ వాయువును పీల్చుకొగాలుగుతున్నాం అని చెప్పారు. ఆ అమరుల త్యాగాలను స్మరించుకుంటు భారతదేశ ఐక్యతను, జాతీయతను దేశభక్తిని ప్రపంచ దేశాలకు చాటిచెప్పే విదంగా భారత దేశమంతటా నరేంద్రమోదీ పిలుపు మేరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ఇందూర్ నగరంలోని గాంధీ చౌక్ నుంచి ఎన్టీఆర్ చౌరస్తా వరకు పెద్ద ఎత్తున తిరంగా ర్యాలీ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రపంచ దేశాలు భారత్ వైపు చూస్తున్నాయంటే కారణం మనలో ఉన్న దేశభక్తి, సంస్కృతి, సంప్రదాయలే అని తల్లి తండ్రులు కానీ గురువులు కానీ చిన్నప్పటినుంచే పిల్లలలో దేశభక్తి పెంపొందించే విదంగా ఆ ఛత్రపతి శివాజీ మహారాజ్ కి జిజీయాభాయ్ ఎలా దేశభక్తిని నూరి పోసిందో ఆ విదంగా ప్రతి ఇంట్లో ఒక శివాజీ మహారాజ్ ను తయారు చేయాలని కోరారు. మనుషులు ఎందరో పుడుతుంటారు కానీ చరిత్రలో కొందరే నిలుస్తారు అని, అలా చరిత్ర పూటలలో నిలిచినవారిలో భగత్ సింగ్, చంద్రశేఖర్ ఆజాద్, సుభాష్ చంద్రబోస్, అల్లూరి సీతారామరాజు, ఝాన్సీ లక్ష్మీభాయ్ లాంటి వీరులను, వీరవనీతలను ఆదర్శంగా తీసుకొని నేటి యువతరం ముందుకు పోవాల్సిన అవసరం ఉందని సూచించారు. ఈ దేశాన్ని రెండు వందల సంవత్సరాలు బ్రిటిష్ వాడు పరిపాలించి దోచుకుంటే, మత ప్రతిపదికన ఈ దేశాన్ని విచ్ఛిన్నం చేసింది కాంగ్రెస్ అని, కాంగ్రెస్ అరవై - ఏండ్ల పాలనలో తల్లి భరతమాత తల వంటి భాగం కాశ్మీర్ లో మన త్రివర్ణ పథకాన్ని ఎగురావేయలేని పరిస్థితి మనం చూసాం అని, కానీ కేంద్రంలో బిజెపి నరేంద్రమోదీ అధికారంలోకి వచ్చాక ఈ రోజు కాశ్మీర్ వికసిత్ భారత్ లో స్వేచ్ఛ వాయువుని పీల్చుకుంటుందని, దేశంలో శాంతి భద్రతలు కానీ సంక్షేమ ఫలాలు కానీ అట్టడుగు స్థాయి చివరి వ్యక్తికి కూడా కేంద్ర ప్రభుత్వం అందించే పథకాలు చేరుతున్నాయని అన్నారు. ప్రపంచ దేశాలకే పెద్దన్న పాత్ర పోషించే స్థాయికి భారత్ చేరుకుందని, భారతీయుల అందరి లక్ష్యం జాతీయ పునర్నిర్మాణం భారత దేశాన్ని విశ్వగురుగా చూడాలనే సంకల్పం సాకారానికి మహనీయుల పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని వారి ఆశలకు, ఆకాంక్షలకు అనుగుణంగా కలిసి ముందుకు పోవాల్సిన అవసరం ఉందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ గోపిడి స్రవంతి రెడ్డి, కార్పొరేటర్లు నేలం రాజు, ప్రవళిక, సాదుల సాయి వర్ధన్, మాస్టర్ శంకర్, నాయకులు మాదాసు స్వామి యాదవ్, రోషన్ లాల్ బోరా, చిరంజీవి, లక్ష్మీనారాయణ, పోతన్కర్ లక్ష్మీనారాయణ, రేంజర్ల నరేష్, సందీప్, మండల అధ్యక్షులు, బీజేపీ నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

### సీబీసీ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ బి. ధర్మానాయక్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



మత్తు పదార్థాలకు విద్యార్థులు, యువత దూరంగా ఉండాలని సీబీసీ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ బి. ధర్మ నాయక్ తెలిపారు. సోమవారం నిజామాబాద్ కేంద్రీయ విద్యాలయంలో కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో "నశా ముక్త భారత్ అభియాన్" లో భాగంగా మాదక ద్రవ్యాల నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన కల్పించి విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా సీబీసీ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ మాట్లాడుతూ.. సమాజంలో రోజురోజుకూ యువతకు ప్రమాదకరంగా మారుతున్న మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఆవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఇటీవల యువత గంజాయి తదితర మత్తు పదార్థాలకు బానిసలవుతున్నారన్నారు. మాదక ద్రవ్యాలతో అనారోగ్యం పాలై జీవితం అంధకారమవుతుందని అన్నారు. యువత చదువుతోపాటు క్రీడలపై మక్కువ పెంచుకోవాలని, క్రమ శిక్షణతో కూడిన చదువు వలన ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని అన్నారు. అలాగే కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ బి. ఎస్. మీనా మాట్లాడుతూ.. గంజాయి, మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలన్నారు. మాదక ద్రవ్యాల సేవనం వల్ల కలిగే దుష్పరిణామాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆకాశవాణి ట్రాన్సమిషన్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మోహన్ దాస్, సెంట్రల్ బ్యూర్ ఆఫ్ కమ్యూనికేషన్ ఫీల్డ్ పబ్లిసిటీ అసిస్టెంట్ రషీద్, సీబీసీ ఎంటిఎస్ పోచయ్య, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి వెల్లువెత్తిన ఫిర్యాదులు

### అర్జీలను వెంటవెంట పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. అర్జీలకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను వెంటదివెంట పరిష్కరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 154 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ ఎం. మకరంద్, ట్రైనీ కలెక్టర్ సంకేత్, డీఆర్డీఓ సాయాగౌడ్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ అర్జీదారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పేదలపై అధికారులు నిర్లక్ష్యం వీడాలి

### పేదలపై కపట ప్రేమ వద్దు

### ప్రభుత్వ స్థలం కబ్జాకు యత్నం

### సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు ఆరోపణ

### చందూర్ తహసీల్దార్ ఆఫీస్ ముందు పేదల ధర్నా

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ






పేదలపై అధికారులు నిర్లక్ష్యం వేయడాలని పేదలపై కపట ప్రేమలు చూపవద్దని సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు అన్నారు. గత 17 ఏండ్లుగా చందూరు మండల కేంద్రంలోని మగ్రి బోగడ కాలనీలో నిరుపేదలకు పట్టాలిచ్చి స్థలం చూపించకుండా అధికారులు నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించడం పద్ధతి కాదని అధికారులు తీరు మార్చుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు అన్నారు. సోమవారం ఇండ్ల స్థలాలు లేని నిరుపేదలు తమకు స్థలాలు చూపెట్టాలని డిమాండ్ చేస్తూ, తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ధర్నాను ఉద్దేశించి రమేష్ బాబు మాట్లాడుతూ, జిల్లాలో ఎక్కడ లేని విధంగా చందూర్ మండల అధికారుల తీరు విడ్డూరంగా ఉందని మండిపడ్డారు. మండలం మారిన చందూర్ పేద ప్రజల బతుకు మారలేదన్నారు. నోరులేని నిరుపేదలకు స్థలం చూపెట్టకుండా ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేస్తారేమోనని ప్రజలకు అనుమానం కలుగుతుందన్నారు. అనుమానాలకు తావివ్వకుండా అధికారులు వెంటనే పట్టాలు ఉన్న నిరుపేదలకు స్థలం చూపెట్టాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ స్థలంలో నిరుపేదలతో గుడిసెలు వేస్తామని హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని వెంటనే సమస్య పరిష్కరించాలని కోరారు. ఈ ఆందోళనలో సీపీఎం ఏరియా కార్యదర్శి నన్నేసాబ్, పార్టీ నాయకులు సాయిబాబా, లక్ష్మణ్, సత్యనారాయణ, రాజయ్య, గ్రామస్తులు గంగామణి, సాయిలు, పద్మ, బాగవ్వ, అబ్బులు, గంగారాం, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## గిరిరాజ్ కళాశాల సమస్యలు పరిష్కరించాలి

### పిడిఎస్‌యు ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ కు వినతి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యావిభాగం

నిజామబాద్ నగరంలోని గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల సమస్యలు పరిష్కరించాలని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామ్మోహన్ రెడ్డికి ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.యస్.యు.) ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్క గణేష్, కళాశాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నాగేష్, సలీం మాట్లాడుతూ కళాశాలలోకి ఆకతాయిలు, గంజాయి సంబంధించిన వ్యక్తులు వస్తున్నారన్నారు. అటువంటి వారు రాకుండా చర్యలు తీసుకోవాల్సిందిగా, కళాశాల చుట్టూరా సీసీ కెమెరాలు అమార్చాల్సిందిగా కోరారు. కళాశాల చుట్టూరా ప్రహరీ గోడ నిర్మించాల్సిందిగా కోరారు. విద్యార్థులకు ఇంగ్లీషు, కంప్యూటర్ సంబంధించిన స్కిల్స్ పెరగడానికి కళాశాలలో నాలెడ్జ్ సెంటర్ ని ఏర్పాటు చేయాల్సిందిగా కోరారు. విద్యార్థుల అందరికీ పాఠ్యపుస్తకాలు అందుబాటులో ఉండే విధంగా చూడాలన్నారు. రాష్ట్ర ఉన్నత విద్య శాఖ తెలిపిన విధంగా విద్యార్థులను ఎటువంటి స్కాలర్షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను అడగవద్దని సర్టిఫికెట్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కళాశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల కమిటీ సహాయ కార్యదర్శి నసీర్, నాయకులు అనిల్, మంగ, గోపాల్, చందన, వివేక్, లిఖిత, షన్ను వర్మ తదితరులు పాల్గొన్నారు.

## ఐడిసిఎంఎస్, డిసిసిబి చైర్మన్ లకు ఘన సన్మానం



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

సొసైటీ మాజీ సభ్యుల ఆధ్వర్యంలో నిజామాబాద్ లో ఉమ్మడి జిల్లా ఐడీసీఎంఎస్ చైర్మన్ గా ఎన్నికైన బాధవత్ తారా చంద్ నాయక్ ను ఆఫీస్ లో మర్యాద పూర్వక ముగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా జిల్లా డీసీసీబీ చైర్మన్ కుంట రమేష్ రెడ్డిని తన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి ఫ్లవర్ బొకే అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో డీఎఫ్సిఎస్ మాజీ డైరెక్టర్ బట్టు నరేందర్, డిసిసిబి మాజీ డైరెక్టర్ మీసాల రవి, ఐడిసిఎంఎస్ డైరెక్టర్ న్యాస రాజేశ్వర్, దుబ్బాక రవి కుమార్, డి ఎఫ్ సి ఎస్ డైరెక్టర్ టప్పు గంగాధర్, మాజీ ఎంపీటీసీ అల్లుళ్ల బాల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

మంగళవారం,
13-08-2024



# మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి



**బిఆర్ఎస్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా**

**అనంతరం మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం**

టైమ్స్ ఆఫ్ వార్త–మందమర్రి

పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని 24 వార్డులలో ప్రజలు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని, వెంటనే మున్సిపాలిటీ పరిధిలోని 24 వార్డులలో నెలకొన్న సమస్యలు సత్వరమే పరిష్కరించాలని బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జె రవీందర్, టిబిజికెఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్ లు డిమాండ్ చేశారు. ఈ మేరకు డిమాండ్ చేస్తూ సోమవారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం పాత బస్టాండ్ జయశంకర్ చౌరస్తా నుండి మున్సిపల్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి, మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, అనంతరం మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్లకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జె రవీందర్ మాట్లాడుతూ, మున్సిపాలిటీ పరిధిలోని యాపల్ కేకే 2, కేకే 5 ఫిల్టర్ బెడ్ ఏరియాలలో స్మశాన వాటికలు నిర్మించకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని అభివృద్ధి పనులను కొంతమంది నాయకులకు కట్టబెట్టడం కోసం, మున్సిపాలిటీలోని ఇంజనీరింగ్ విభాగాన్ని అవమాన పరుస్తూ, నిర్వీర్యం చేస్తూ, ఇటీవల మున్సిపల్ పరిధిలోని ఒక కోటి 20 లక్షల రూపాయల అభివృద్ధి పనులను పంచాయతీ వ్యవస్థకు అప్పగించడాన్ని తాము అభ్యంతర వ్యక్తం చేస్తున్నామని తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని 24 వార్డులలో నెలకొన్న మంచినీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అసంపూర్తిగా ఉన్న సమీకృత మార్కెట్ భవన నిర్మాణ పనులను వెంటనే పూర్తిచేసి, మార్కెట్ ను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. అదేవిధంగా రైల్వే ఫ్లై ఓవర్ వంతెనపై లైటింగ్ అమర్చాలని, ట్యాంక్ బండ్ పై వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని, స్టేషన్ రోడ్ నుండి సినిమా హాల్ వరకు రోడ్డు నిర్మించాలని, అదేవిధంగా పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా నుండి గంప శంకరయ్య దుకాణం వరకు రోడ్డు నిర్మించాలని డిమాండ్ చేశారు. పాత బస్టాండ్ జయశంకర్ చౌరస్తా నుండి రామన్ కాలనీ వరకు అసంపూర్తిగా నిర్మితమైన డివైడర్ లను వెంటనే పూర్తి చేయాలన్నారు. దోమల వలన ప్రజలు తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారని, మున్సిపాలిటీ పరిధిలో దోమల నివారణకు పాగింగ్ చేయాలని డిమాండ్ చేశారు. పట్టణంలో కుక్కలు బెడదతో ప్రజలు తీవ్ర భయాందోళనలకు లోను అవుతున్నారని, కుక్కల బారి నుండి ప్రజల రక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్, టిబిజికేఎస్ నాయకులు ఓ రాజశేఖర్, మద్ది శంకర్, బండారి సూరిబాబు, ఎండి అబ్బాస్, బొరిగం వెంకటేష్, మేడిపల్లి మల్లేష్, తోట సురేందర్, బట్టు రాజ్ కుమార్, తొగరి వెంకన్న, మొగురం శ్రీనివాస్, దాసరి రాజనర్సు, సీపెల్లి సాగర్, బిఆర్ఎస్, టీబీజీకేఎస్ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థి, సోషల్ మీడియా, యువజన, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన సమగ్ర శిక్ష ఉద్యోగులకు నివాళులు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం రాష్ట్ర శాఖ పిలుపుమేరకు నందిపెట్ మండల విద్యా వనరుల కేంద్రంలో సమగ్ర శిక్షలో గత కొన్ని రోజుల క్రితం పనిచేస్తూ మరణించిన ఉద్యోగులకు, వివిధ కారణాలచే ప్రాణాలు కోల్పోయిన ఉద్యోగులకు నివాళులు అర్పించారు. సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఉద్యోగ భద్రత లేనందున తక్కువ వేతనాలతో పాటు పని భారం పెరగడం, పెరిగిన నిత్యవసర ధరలకు కుటుంబ పోషణ భారాన్ని మోయలేక నిరాశ నిస్పృహలకు లోనై గుండెపోటుతో సగటున ప్రతి నెలకు ఇద్దరు చొప్పున కొన్ని వందల మంది మరణించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా పరిష్కరించవలసిన సమస్యలను ప్రస్తావించారు. ఇందులో భాగంగా క్రమబద్ధీకరణ చేయాలని, తక్షణమే బేసిక్ పే (ఎం టి ఎస్) అమలు చేయాలని, ఆరోగ్య బీమా రూ.5 లక్షలు జీవిత బీమా రూ.10 లక్షలు, ఉద్యోగ విరమణ చేసిన వారికి రూ.10 లక్షల ప్రయోజనం కల్పించాలని ప్రభుత్వం మానవతా దృక్పథంతో పై సమస్యలు పరిష్కరించని యెడల దశలవారీగా నిరసనలు తెలియజేసి సమ్మెకు పిలుపు ఇస్తామని సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కే. రాజు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు, ఐఆర్పిలు నగేష్ గౌడ్ సురేష్, ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్ విద్యాసాగర్, కంప్యూటర్ ఆపరేటర్ పవిత్రాన్, సిఆర్పి లు రమేష్, శ్రీనివాస్, మెసెంజర్ హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణ కోసం ఉద్యమిస్తాం

**ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి రఘురాం**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న విద్యారంగా అభివృద్ధితోపాటు విద్యారంగ పరిరక్షణ కోసం ఉద్యమిస్తామని ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి రఘురాం అన్నారు. నిజామాబాద్ జిల్లా కార్యాలయంలో 89వ ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రఘురాం మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం తక్షణమే ప్రభుత్వ విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని అన్నారు. ముందుగా ఏఐఎస్ఎఫ్ జెండాను రఘురాం ఆవిష్కరించారు. దేశ స్వాతంత్ర్యం పోరాటంలో విద్యార్థులను, యువకులను ఏకం చేసి బ్రిటిష్ వారిని తరిమిన చారిత్రక నేపథ్యం వున్న సంఘం ఏఐఎస్ఎఫ్ అని అన్నారు. 1936, ఆగస్టు 12న ఏర్పడిన ఏఐఎస్ఎఫ్ విద్యారంగ సమస్యలపై అలుపెరుగని ఉద్యమాలు నిర్వహిస్తోందని తెలిపారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో గత పది సంవత్సరాలుగా విద్యారంగం నిర్లక్ష్యానికి గురయ్యాయని, విద్యార్థుల పట్ల ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరించిందని రఘురాం తెలిపారు. గత ప్రభుత్వం వైఫల్యాలపై ప్రజలను చైతన్య పరిచి, పోరాటాలు నిర్వహించిన ప్రభుత్వం విద్య రంగం పై నూతనంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని రఘురాం డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీలలో టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని, పెంచిన పీజీ, పీహెచ్డీ ఫీజులు తగ్గించాలని కోరారు. పూర్తి స్థాయి వీసీలను నియమించి నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి కుశాల్, జిల్లా నాయకులు శివాజీ, సుమన్, టోకు, సాయి, విఠల్, ప్రేమ్, రమేష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## వారానికొకసారి డ్రైడె పాటించాలి : డాక్టర్ ప్రకాష్ కుమార్



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

వారానికోసారి డ్రైడె పాటించాలని కల్లడి ప్రదామిక ఆరోగ్య కేంద్రం వైద్యాదికారి డాక్టర్ ప్రకాష్ కుమార్ అన్నారు. సోమవారం మాక్లూర్ మండల అమ్రాద్ గ్రామంలో జిల్లావైద్యాధికారి, డాక్టర్ రాజశ్రీ ఆదేశాల మేరకు, వైద్యశిబిరం నిర్వహించారు.ఈ సందర్భముగా 4 గురికి రక్తపరీక్షలు నిర్వహించి, 80 మందికి వైద్య సేవలు అందించారు.వీడీసీ గ్రామ పంచాయతీ సిబ్బందితో కలిసి, ఇంటింటికి తిరుగుతు, ప్రతి ఒకరు పరిశరాలను శుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు.కార్యక్రమములో డాక్టర్ ప్రకాష్ కుమార్ తో పాటు, ఆరోగ్య విస్తీర్ణధికారి ప్రవీణ్ రెడ్డి,డాక్టర్ స్నేహ, జ్యోతి, ఆశకార్యకర్తలు లలిత, మమత, సవిత, అనురాధ, తదితరులు పాల్గొన్నారు.

## హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో భారీ కొవ్వొత్తుల ర్యాలీ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో మంగళవారం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించనున్నట్లు నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే దంపతుల సూర్యనారాయణ గుప్త అన్నారు. హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా హాజరయ్యారు. సమావేశంలో వివిధ సంఘాల నాయకులతో సమావేశామై బాంగ్లాదేశ్ సంఘటన పై స్పందిస్తూ బాంగ్లాదేశ్ లో హిందూ ఆడబిడ్డలపైన, హిందూ దేవాలయాలపైన జరుగుతున్న మారనకాండకు నిరసనగా వివిధ హిందూ సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం 6 గంటలకు నగరంలోని ఆర్ ఆర్ చౌరస్తా నుంచి గాంధీ చౌరస్తా వరకు కొవ్వొత్తుల నిరసన ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని, హిందువుల ఐక్యతను చాటిచెప్పే విదంగా, బంగ్లాదేశ్ హిందువులకు మద్దతుగా నగరంలో ఉన్న హిందువులు పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ హిందూ సంఘ్ పెద్దలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భారత స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొన్న మొదటి విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి




తెల్ల దొరల బానిస సంకెళ్ల విముక్తి కోసం ఎదిరించి పోరాడేందుకు భారతదేశ స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొన్న మొట్టమొదటి విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం మాజీ నాయకులు, సిపిఐ పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్ అన్నారు. ఏఐఎస్ఎఫ్ 89వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని అబ్దుల్లాపూర్మెట్ మండల సమితి ప్రధాన కార్యదర్శి చింత వెంకటేష్ ఆధ్వర్యంలో రావి నారాయణరెడ్డి కాలనీ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేసిన ఏఐఎస్ఎఫ్ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి, ఆవిర్భావ దినోత్సవ కేక్ కట్ చేసి సంబరాలు ప్రారంభించారు. అనంతరం పబ్బతి లక్ష్మణ్ మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్ లక్నో మహానగరంలో 1936 ఆగస్టు 12న ఆవిర్భవించినదని, బ్రిటిష్ సామ్రాజ్యవాదుల బానిస చరణం నుండి మాతృభూమి విముక్తి కోసం వీరోచిత స్వాతంత్ర ఉద్యమంలో పిడికిలి బిగించి స్వాతంత్రం మా జన్మ హక్కు భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని భరతమాత బానిస సంకెల నుంచి విముక్తి కావాలని ఎందరో విద్యార్థులు ప్రాణాలర్పించిన వారి త్యాగాల ఫలితంగానే భారతదేశ నేడు స్వేచ్ఛావాయువులు పీలుస్తుందన్నారు. ఈ సంఘం ద్వారా పోరాటాలు త్యాగాలే ధ్యేయంగా స్వాతంత్యానంతరం ప్రభుత్వ విద్య అందరికీ విద్య అనే నినాదంతో విద్యా పరిరక్షణకై శాస్త్రీయ విద్యా విధానం వర్ధిల్లాలి అని 89 సంవత్సరాలుగా విద్యార్థుల శ్రేయస్సు కోసం అశేష త్యాగాలు చేస్తూ నాటి నుండి నేటి వరకు గల్లి నుండి ఢిల్లీ వరకు విద్యార్థులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై ఉద్యమాల ఊపిరిగా పోరాటాలు ప్రాణంగా విద్యారంగ సమస్యలపై పోరాడుతూ నినదించిన తెలంగాణ రైతాంగ పోరాటంలో విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని వీరోచిత పోరాటాలు 18 సంవత్సరాలకే ఓటు హక్కు అంటూ, తెలంగాణ ఉద్యమం తొలి మలిదశ స్వరాష్ట్ర తెలంగాణ ఉద్యమం ప్రభుత్వ హాస్టల్లో సమస్యలపై యూనివర్సిటీ విద్యను కాపాడుకుంటూ పాలకుడు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలను ఇప్పటికప్పుడు ఎండగడుతూ నిరంతరం పోరాటం చేస్తూ దేశంలో ఎన్నో విజయాలు సాధించిందని ఆయన గుర్తు చేశారు. అబ్దుల్లాపూర్మెట్ మండలంలో విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు నిర్వహించాలని, రాష్ట్ర బడ్జెట్ లో విద్యా రంగానికి 5.7% శాతం మాత్రమే ప్రభుత్వం కేటాయించడాన్ని తాము ఖండిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు భూక్య వినోద్, మండల నాయకులు వట్టి కార్తీక్ రెడ్డి, గర్ల్స్ కన్వీనర్ చెంచేటి జోష్ణ, భాను ప్రకాష్, నరేష్, నవీన్, జాహ్నవి, జ్యోతి సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలకు నిత్యం అవగాహన కల్పించాలి



టైమ్స్ ఆఫ్ వార్త –మహబూబాబాద్ జిల్లా ప్రతినిధ్ది

డయల్ 100 ఫోన్ రాగానే స్పందించి ఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం చేకూర్చాలి లికేసముద్రం పోలీస్ స్టేషన్ ను సందర్శించిన జిల్లా అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య ఈ రోజు జిల్లా అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య గారు కేసముద్రం పోలీస్ స్టేషన్ ను సందర్శించడం జరిగింది. పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించి,పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లోని అధికారులు,సిబ్బందికి పలు సూచనలు చేశారు.డయల్ 100 ఫోన్ రాగానే స్పందించి ఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రజలకు అవగాహన కల్పిస్తూ నివారణా చర్యలు చేపట్టాలని తెలిపారు.సైబర్ నేరాల బారిన పడకుండా ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేయాలని తెలిపారు.అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.5%ూ% అమలులో భాగంగా పోలీస్ స్టేషన్ రికార్డులను ఒక క్రమ పద్ధతిలో అమర్చుకోవాలని తెలియజేసారు.వర్టికల్స్ వారీగా అధికారులు మరియు సిబ్బంది తమ విధులను బాధ్యతగా నిర్వర్తించాలని తెలిపారు.అనంతరం అధికారులు మరియు సిబ్బంది సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో డిఎస్పీ తిరుపతి రావు,రూరల్ సీఐ సర్వయ్య, కేసముద్రం ఎస్.ఐ మురళీధర్, సిబ్బంది పాల్గొన్నారు.

## స్థానిక సమస్యలు పరిష్కరించాలని ఐద్వా ఆధ్వర్యంలో వినతి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

స్థానిక సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఐద్వా ఆధ్వర్యంలో కలెక్టరేట్ లో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి సుజాత మాట్లాడుతూ ముఖ్యంగా నాగారంలో స్మశాన వాటిక రోడ్ల మరమ్మత్తుల వీధిలైట్ల సమస్యలు ఉన్నాయని, గతంలో చాలాసార్లు మున్సిపల్ కమిషనర్ ను కలిసి వినతి పత్రం అందజేశామని, స్మశాన వాటికకు నిధులు కేటాయించామని పనులు ప్రారంభిస్తారని గతంలో చెప్పడం జరిగిందన్నారు. ఇప్పటివరకు కూడా ఎలాంటి పనులు ప్రారంభించలేదని, అలాగే వర్షాకాలంలో ఎవరైనా చనిపోతే దహనం చేసేటప్పుడు అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. అక్కడ ఉన్న స్మశాన వాటికకు ప్రహరీ గోడ గాని రేకుల షెడ్డు గాని నీటి సౌకర్యం గానీ ఎలాంటి సౌకర్యాలు లేకపోవడం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అలాగే రోడ్లపై విపరీతమైన గుంతలు ఉండడం వల్ల ఈ వర్షాకాలం ఆ గుంతలు కనిపియ్యక చాలామంది పడిపోతున్నారన్నారు. వీటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ ను ఐద్వా తరఫున విజ్ఞప్తి చేశారు. లేదంటే స్థానిక సమస్యలు పరిష్కరించేంతవరకు పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగర నాయకురాలు రేఖ, స్థానికులు సత్యశీల, జ్యోతి బాయ్, రేఖ భాయ్, ఫిరంగి భాయ్, సునీత తదితరులు పాల్గొన్నారు.

## ఏకగ్రీవంగా మెదక్ జిల్లా ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సంఘం ఎన్నిక



టైమ్స్ అఫ్ వార్త–మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

సోమవారం నాడు సుమారు 30మంది మెదక్ జిల్లా నిరుద్యోగ ఉద్యమ కళాకారులందరూ మెదక్ పట్టణంలోని టిఎన్జీవో భవన్లో సమావేశమై జిల్లా ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సంఘం అధ్యక్షునిగా శ్రీ గుడాల సత్యనారాయణ నూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ ఎన్నికలలో భాగంగా ఉపాధ్యక్షులుగా పుల్లెల రమేష్ కార్యదర్శిగా వల్లపు స్వామి సహకార్య దర్శిగా శేఖర్ చారి మహిళా అధ్యక్షురాలిగా బద్దం సుమలత సోషల్ మీడియా ప్రచార కార్యదర్శిగా కంచనపల్లి బిక్షపతి ఎన్నిక కావడం జరిగింది 30 మంది కళాకారులతో ఏర్పాటైన ఈ సమావేశంలో నిరుద్యోగ ఉద్యమ కళాకారుల పలు సమస్యల గురించి చర్చించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నూతనంగా ఎంపికైన అధ్యక్షులు శ్రీ గుడాల సత్యనారాయణ మాట్లాడుతూ నిరుద్యోగ ఉద్యమ కళాకారులకు ప్రభుత్వం సాంస్కృతిక సారధిలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని మరియు పలు ప్రభుత్వ సంబంధిత సాంస్కృతిక కార్యక్రమాలు నిరుద్యోగ ఉద్యమ కళాకారులకు డిపిఆర్ఓ గారి ఆధ్వర్యంలో ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరడం జరిగింది.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం, 13-08-2024


## ఎడపల్లి శ్రీరామ మఠంలో లలిత సహస్రనామం, కుంకుమార్చన, కార్యక్రమం

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండల కేంద్రంలో బాసర శ్రీ ఆది శంకరాచార్య భగవాన్ నామ సంకీర్తన మండలి గంగాధర్ శర్మ పవన్ శర్మ ఆధ్వర్యంలో లలిత సహస్రనామ కుంకుమార్చనను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...సుమారు 100మంది మహిళ భక్తులు పాల్గొని సుమారు మూడు గంటల సమయం వెచ్చించి కుంకుమార్చన నిర్వహిస్తూ భక్తి పాటలు సంకీర్తనలతో పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్ పర్సన్ రజిత యాదవ్, మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## మానవత్వం చాటుకున్న మెదక్ ఇన్‌చార్జీ కంటారెడ్డి తిరుపతిరెడ్డి



మృత్యుని కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం
స్థానిక మాజీ ఎంపీటీసీ బాల్ రెడ్డి సమక్షంలో అందజేత

టైమ్స్ ఆఫ్ వార్త- నిజాంపేట్

మెదక్ జిల్లా నిజాంపేట మండల్ చల్మెడ గ్రామం లో నిన్న రాత్రి 11 గంటలకు చెత్రి శ్రీశైలం తండ్రి మల్లేశం 40 సంవత్సరాలు ఆర్థిక ఇబ్బందులతో చనిపోయినాడు అతనికి ఇద్దరు కుమారులు ఉన్నారు ఇట్టి విషయం స్థానికటిఆర్ఎస్ నాయకులు ద్వారా మెదక్ నియోజకవర్గ ఇన్‌చార్జి కంటారెడ్డి తిరుపతి రెడ్డి తెలుసుకొని వారికి తక్షణసాయంగా కంటారెడ్డి తిరుపతిరెడ్డి ట్రస్టు ద్వారా రూ.5000లు ఆర్థిక సహాయం అందించడం జరిగింది వారికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీటీసీ నంద్యాల బాల్రెడ్డి మాజీ ఆలయ కమిటీ చైర్మన్ ఆకుల మహేష్ గ్రామ పార్టీ అధ్యక్షుడు రాగుల బాబు మాజి ఎంపిటిసి కిష్టా గౌడ్ మాజీ వార్డ్ మెంబర్ తిరుమలయ్య బాజ సత్తయ్య భాజ తిరుమలయ్య బాజా దుర్గయ్య కాకి రాజయ్యఆకుల దుబ్బరాజం ఆకుల భాస్కర్ బాజబాబు మల్లన్న లింగయ్య పుల్లన్న బీరయ్య బాగొల్ల రాజయ్య ల్యా తోల్ల గుట్టయ్య మల్లన్న కనకయ్య బాగోల లింగం బొమ్మన బిక్షపతి గడ్డమీద శివరాజం కంపెనీ మల్లేశం కంపే పరశురాములు కురుమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమం




టైమ్స్ ఆఫ్ వార్త- మందమర్రి

బిజెపి జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, రాష్ట్ర అధ్యక్షుడు కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలో బిజెపి ఆధ్వర్యంలో సోమవారం హర్ ఘర్ తిరంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని నీటితో శుభ్రం చేసి పూలమాలతో అలంకరించి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహ ప్రాంగణంలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షుడు మార్త కుమారస్వామి, పట్టణ కార్యక్రమ ఇంచార్జ్ కొక్కుల సతీష్ లు మాట్లాడుతూ, హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా బిజెపి అధిష్టానం పిలుపు మేరకు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మహనీయుల విగ్రహాలను శుభ్రం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్యాతనపల్లి ఇంచార్జ్ రొడ్డ మోహన్, బీసీ మోర్చా పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, పార్టీ పట్టణ ఉపాధ్యక్షుడు దాసరి నర్సింగ్, సీనియర్ నాయకులు డివి దీక్షితులు, రాంటెంకి దుర్గరాజ్, మేకల రమేష్, నాయకులు పారిపల్లి శ్రీనివాస్, వంగల గణపతి తదితరులు పాల్గొన్నారు.

## నల్ల వజ్రం కీర్తి పురస్కారాన్ని అందుకున్న కళాకారుడు సాధనవేణి ప్రభాకర్






టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

పట్టణంలో నటరాజ్ కళా నిలయాన్ని స్థాపించి, ఎంతోమంది కళాకారులను తయారుచేసి, కళా రంగానికి ఏనలేని సేవలు చేసి, గుర్తింపు తెచ్చుకున్న కళాకారుడు సాధనవేణి ప్రభాకర్ కి సినీ, రాజకీయ, టీవీ ప్రముఖులు నల్ల వజ్రం పేర కీర్తి పురస్కారాన్ని అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికను, ప్రశంస పత్రాన్ని అందజేశారు. ఆదివారం గోదావరిఖనికి చెందిన తార ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో నిర్వహించిన కార్యక్రమంలో సింగరేణిలో మందమర్రి ఏరియా వర్క్ షాప్ లో ఎలక్ట్రిషన్ గా విధులు నిర్వహిస్తున్న ప్రభాకర్ ను సన్మానించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ, ప్రభాకర్ విద్యార్థి దశనుండే క్రేజీ షోల ద్వారా కళా రంగానికి పరిచయమయ్యి, నటుడిగా,గాయకుడిగా,సంగీత దర్శకుడిగా, నృత్యకారుడిగా,గేయ రచయిత గా గుర్తింపు తెచ్చుకున్నారని, అదేవిధంగా నటరాజు కళానిలయన్ని స్థాపించి, ఉచితంగా 300 మంది కళాకారులను తయారుచేసిన, మహోన్నత వ్యక్తి ప్రభాకర్ అని కొనియాడరు. సంగీత వాయిద్యాలలో పిల్లనగ్రోవి, బుల్బుల్,సితార వాయించడంలో ప్రభాకర్ మంచి నేర్పరి అని తెలిపారు. ప్రభాకర్ ప్రజలను చైతన్యవంతులుగా చేయడం కేవలం కళలు, కళాకారులతో మాత్రమే సాధ్యపడుతుందని నమ్మిన వ్యక్తి అని, కళాకారుడి గా సామాజిక బాధ్యతగా ముందుకు సాగాలని నమ్మిన వ్యక్తి అని కొనియాడారు. ప్రభాకర్ ను సింగరేణి యాజమాన్యం అన్ని విధాలుగా ప్రోత్సహించడం వలన నాలుగు శతాబ్దాలుగా కళా రంగంలో కొనసాగుతూ, అనేకసార్లు కోలిండియా పోటీల్లో పాల్గొని, అనేక బహుమతులు సాధించారని గుర్తు చేశారు. అదేవిధంగా సింగరేణి కార్మికులకు రక్షణ పై అవగాహన కోసం అనేక నాటకాలు సైతం వేసి, వారికి అవగాహన కల్పించారని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ పోరాటంలో ధూమ్ ధామ్ లో సైతం పాల్గొని, తన గాత్రంతో ఎంతోమంది ప్రజలను చైతన్యవంతుల్ని చేసి, తెలంగాణ పోరాటంలో ముఖ్య పాత్ర పోషించారని తెలిపారు.

## ప్రజావాణిలో పాల్గొన్న అధికారులు

టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్



మండల కేంద్రంలో జరిగిన ప్రజావాణిలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ ఆశిష్ గ్వన్ ఆదేశాల మేరకు ప్రజావాణి నిర్వహించారు. మండలానికి వచ్చిన సంబంధిత ఫిర్యాదులను పరిష్కరిస్తామని మండల తాసిల్దార్ శివప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి, వెటర్నరీ డాక్టర్ దేవేందర్, ఎం పి హెచ్ ఓ వెంకటరమణ, కోపరేటివ్ డిపార్ట్మెంట్ జి. రమేష్, ఎస్ కే వైద్, ఎక్సైజ్ ఐకెపి ఎపిఎం శ్రీనివాస్, బి. సునీత, బీసీ హాస్టల్ ఎంఏఓ రాధా తదితరులు పాల్గొన్నారు.

## కేఎల్ మహేంద్ర ఆశయాలను కొనసాగించాలి



టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

ప్రపంచ కార్మిక సంఘాల అధ్యక్షుడు, సింగరేణి లాభాలవాట ప్రదాత, అమరజీవి కేఎల్ మహేంద్ర ఆశయాలను కొనసాగించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) నేతలు పిలుపునిచ్చారు. మహేంద్ర 17వ వర్ధంతి సందర్భంగా యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్ అధ్యక్షతన సోమవారం ఏరియా జిఎం కార్యాలయంలో కేఎల్ మహేంద్ర వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా యూనియన్ కేంద్ర కమిటీ ఉపాధ్యక్షుడు మిట్టపల్లి వెంకట స్వామి, కార్యదర్శి ఎండి అక్బర్ ఆలీ, ఏరియా ఉపాధ్యక్షుడు భీమానాథుని సుదర్శన్ లు హాజరై, కేఎల్ మహేంద్ర చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్రాంచ్ నాయకులు తిరుపతి గౌడ్, ఇప్పకాయల లింగయ్య, టేకుమట్ల తిరుపతి, మైనింగ్ స్టాఫ్ నాయకులు వంగర ఈశ్వరరావు, గోపతి సత్యనారాయణ వివిధ గనుల పిట్ కార్యదర్శు లు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా సురేందర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



తెలంగాణ రాష్ట్ర హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షునిగా నిజామాబాద్ జిల్లా చెందిన పింజ సురేందర్ ఎన్నికయ్యారు. ఇటీవల హైదరాబాద్ లోని నాచారంలో గల ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో గోనే శ్యాం ప్రసాద్ రావు అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర హ్యాండ్ బాల్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఇందులో భాగంగా 2024 2028 నాలుగు సంవత్సరాల పదవి కాలం కోసం గాను నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ నూతన కార్యవర్గంలో అధ్యక్షులుగా ఢిల్లీ పబ్లిక్ స్కూల్ అండ్ పల్లవి ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్ సీఈవో యశస్వి మల్కా ను ఎన్నుకోగా ప్రధాన కార్యదర్శిగా శ్యామల పవన్ కుమార్ తోపాటు రాష్ట్ర సంఘాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇందులో భాగంగా నిజామాబాద్ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తున్న పింజ సురేందర్ ను ఉపాధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. అయితే హ్యాండ్ బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ప్రధాన కార్యదర్శి ప్రీత్ పాల్ సింగ్ సలూజ, తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ పరిశీలకులుగా శ్రీకాంత్, తెలంగాణ ఒలంపిక్ సంఘం పరిశీలకులుగా ఏ. రవీందర్ గౌడ్ వ్యవహరించారు. అనంతరం హ్యాండ్ బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ప్రధాన కార్యదర్శి ప్రీత్ పాల్ సింగ్ సలూజ చేతుల మీదుగా సురేందర్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా సంఘం అధ్యక్షుడు గంగ మోహన్ చక్రు, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు టి. విద్యాసాగర్ రెడ్డి, రాజేశ్వర్, శ్యామ్, రమణ, గంగాధర్, రాజేందర్, నగేష్, నరేందర్ చారి, భూపతి, సంతోష్ ఠాకూర్ తదితరులు సురేందర్ ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా ఆయనను అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

## సమాఖ్య లీడర్ లను కార్మికులుగా గుర్తించి, గౌరవ వేతనం ఇవ్వాలి..

### ప్రభుత్వం వెంటనే స్పందించి 25సం. గా సమాఖ్య లీడరర్ల సేవలను గుర్తించి వేతనం ఇవ్వాలి... కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్పల్లి నియోజవర్గ స్థాయి లోని సమాఖ్య లీడర్ మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ ఆఫీసు లో వినతిపత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ పాల్గొని ఆయన మాట్లాడుతూ సమాఖ్య లీడర్ లను కార్మికులు గా గుర్తించి, గౌరవ వేతనం ఇవ్వాలని అదనపు కలెక్టర్ డి. విజేందర్ రెడ్డి ని కోరడం జరిగింది. సానుకూలంగా స్పందించిన అదనపు కలెక్టర్ వీటి పై చర్చించి మీకు తెలియజేస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించి 25సం. సమాఖ్య లీడర్ సేవలను గుర్తించి గౌరవ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డి.గణిత, కె.సరస్వతి,టి. అనంత లక్ష్మి, ఎల్. లలిత కుమారి, ఎం. లత,బి. అనురాధ, ఆర్. హేమలత, ఎం. లక్ష్మి, సంతోషిని, శోభ, రాణి, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిది పేదలకు గొప్ప వరం : బండి రమేష్

### ముఖ్యమంత్రి సహాయనిది చెక్కును అందజేసిన బండి రమేష్, జీవిఆర్



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్పల్లి నియోజకవర్గం, 121కూకట్పల్లి డివిజన్, ప్రకాష్ నగర్ కి చెందిన మున్ని కృష్ణ నాయుడు బ్రెయిన్ స్ట్రోక్ వలన సిటీ న్యూరో హాస్పిటల్ లో చేరి చికిత్స పొందడం జరిగింది. అనంతరం కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు ని సంప్రదించగ వారిచే ముఖ్యమంత్రి సహాయానిదికి దరఖాస్తు చేయించగ వారికీ 60000/- రూపాయలు మంజూరు అయినవి, అట్టి చెక్కును కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ చేతులమీదుగా మున్ని కృష్ణ నాయుడు భార్య లలితా, కుమార్తె జయ లకు అందచేయడం జరిగింది. వారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డకి, బండి రమేష్ కి గొట్టిముక్కల వెంకటేశ్వర రావు కి కృతజ్ఞతలు తెలిపారు.

## స్వచ్ఛదనం - పచ్చదనంలో భాగంగా మొక్కలు నాటిన ఎమ్మెల్యే కృష్ణా రావు, జెడ్ సి అపూర్వ చౌహాన్..

### మొక్కలు నాటండి ఆరోగ్యం గా ఉండండి...కృష్ణా రావు




టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

స్వచ్ఛదనం - పచ్చదనంలో భాగంగా కె.పి.హెచ్.బి.కాలనిలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు జోనల్ కమిషనర్ అపూర్వ చౌహన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు,వరద నీటి వల్ల, డ్రైనేజీ వల్ల, వన్ సీటీ, లోద,మలేషియన్ టౌన్ షిప్ ప్రాంతాలలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు -కే.పి.హెచ్.బి కాలనీ లోని ఒకటవ రోడ్డు, మూడవ రోడ్డు, ఏడవ రోడ్డు లోని దొబి ఘాట్ లను మోడల్ దోభి ఘాట్ లుగా ఏర్పాటు చేయాలి - ఎమ్మెల్యే కృష్ణారావు, వర్షాలు వచ్చినప్పుడు దొభీ ఘాట్ వద్ద ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు - ఎమ్మెల్యే కృష్ణారావు, వీలైనంత త్వరగా పనులు చేపడతామని సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ అపూర్వ చౌహన్...

## రోడ్డు విస్తరణ నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్..

### త్వరగా చర్యలు చేపట్టి ట్రాఫిక్ సమస్యను నియంత్రించేందుకు కృషి చేస్తాం.. వెంకటేష్ గౌడ్



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

124 డివిజన్ పరిధిలోని ఉషముళ్ళపూడి ప్రధాన రహదారి ఎల్లమ్మచెరువు వద్ద ముపై లక్షల రూపాయల నిధులతో జరుగుతున్న రోడ్డు విస్తరణ నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఎఇ శ్రావణి తో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఉషముళ్ళపూడి కమాన్ నుండి గాజులరామరం వెళ్లే ఈ ప్రధాన రహదారిలో ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉంది కాబట్టి రోడ్డు విస్తరణ పనులు వేగవంత చేసి పూర్తిచేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ట్రాఫిక్ సంబంధిత సమస్యల గురించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని, తగిన చర్యలు చేపట్టి ట్రాఫిక్ సమస్యను నియంత్రించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, భాస్కర్ రెడ్డి, సంతోష్ బిరాదర్, ఉమేష్, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు...

TIMES OF VARTHA (13-08-24)M_times of varha main (13-2).qxd 8/13/2024 6:45 AM Page 5



# నేడు చలమల శ్రీనివాసరావు స్మృతి వనం ప్రారంభం





- పాల్గొననున్న 4 జిల్లాల పారెస్ట్ అదికారులు, సిబ్బంది

- రేంజ్ కార్యాలయం నుంచి 200 మందితో స్మృతి వనం వరకు ర్యాలీ

- ఫారెస్ట్ డివిజనల్ అధికారి యు .కోటేశ్వరరావు

టైమ్స్ ఆఫ్ వార్త-చంద్రుగొండ

ఈనెల 13వ తేదీన చంద్రుగొండ రేంజ్ పోకలగూడెం బీట్ పరిధిలో బెండాలపాడు అటవీ ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్న చలమల శ్రీనివాసరావు స్మృతి వనంలో వనమోహత్సవం కార్యక్రమం ఘనంగా చేపట్టడం జరిగిందని కొత్తగూడెం ఫారెస్ట్ డివిజనల్ అధికారి యు కోటేశ్వరావు తెలిపారు. సోమవారం ఫారెస్ట్ రేంజ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎఫ్.డి.ఓ మాట్లాడుతూ.. గొత్తికోయల చేతిలో దారుణ హత్యకు గురైన ఫారెస్ట్ రేంజర్ అధికారి చలమల శ్రీనివాసరావు జ్ఞాపకార్థం ఆయన మృతి చెందిన ప్రదేశాన్ని స్మృతి వనంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా ఈనెల 13వ తేదీన ఉదయం 8 గంటలకు స్మృతి వనంలో వనమహోత్సవం కార్యక్రమం, చేపట్టడం జరిగిందని. అలాగే ఆయన స్మారక స్థూపాన్ని కూడా ఆవిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ పాల్గొననున్నారని తెలిపారు. ఉదయం ఏడు గంటలకు రేంజ్ కార్యాలయం నుంచి బెండలుపాడు స్మృతి వనం వరకు 200 మంది సిబ్బందితో భారీ ర్యాలీ నిర్వహించి మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిసిఎఫ్ స్థాయి అధికారులు అలాగే ఖమ్మం, వరంగల్, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, 4 జిల్లాలకు చెందిన జిల్లా ఫారెస్ట్ అధికారులు డివిజన్ స్థాయి అధికారులు రేంజ్ అధికారులు పాల్గొననున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలో ఉన్న ప్రజాప్రతినిధులు, అధికారులు, అనధికారులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, మండల ప్రజలు, ముఖ్యంగా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు భారీ సంఖ్యలో పాల్గొని శ్రీనివాసరావు ఆశయాలను నిలబెట్టేందుకు ప్రతి ఒక్కరు పాల్గొని ఒక మొక్కను నాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రేంజ్ అధికారి సిహెచ్ ఏల్లయ్య, ఫారెస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.




# ప్రజల సమస్యల పరిష్కారానికే ప్రజావాణి

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్



ప్రతి సోమవారం కార్యక్రమానికి వచ్చి సమస్యలకు పరిష్కారాలు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ జిల్లా ప్రజలకు సూచించారు 212 ప్రజావాణి దరఖాస్తులు స్వీకరణ సోమ వారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ వివిధ సమస్యలపై ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కలెక్టర్ కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కరించడానికి ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నామని ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి నేరుగా కలెక్టర్ కార్యాలయానికి వచ్చి చెప్పుకోవాలనీ సూచించారు. వివిధ ప్రజలు పెట్టుకున్న అర్జీలను వాటి పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కొరకు-10ధరణి భూ సమస్యలు-63,పింఛన్లు కొరకు-35, రుణమాఫీ-16, ఇతర సమస్యలు-83 ప్రజలు ప్రజావాణిలో దరఖాస్తుల సమర్పించారు.ఈ కార్యక్రమం లో జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ పైప్ లైన్ తవ్వకల్లో అపశృతి

## మట్టి బెడ్డలు కూలి ముగ్గురి కార్మికులకు గాయాలు

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్



రామయంపేట్ మెదక్ జిల్లా రామాయంపేట మండలం పట్టణ కేంద్రంలో న్యాచురల్ గ్యాస్ పైప్లైన్ ఏర్పాటు కోసం చేపట్టిన తవ్వకాలలో ఈ ప్రమాద సంఘటన జరిగింది. స్థానిక సిద్దిపేట చౌరస్తాలో పైప్లైన్ ఏర్పాటు కోసం పెద్ద గోతి తవ్వగాపైనుంచి మట్టి బెడ్డలు కూలడంతో లోపట ఉన్న కార్మికులకు గాయాలయ్యాయి. వెంటనే స్పందించిన కార్మికులు స్థానికులు వారిని గుంతలో నుంచి బయటకు తీసి రామయంపేటలో గల ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించారు. అక్కడ పరిశీలించిన వైద్య సిబ్బంది స్వల్ప గాయాలైనట్లు తెలిపి తొందరనే కోలుకుంటారని తెలిపారు

# హర్ ఘర్ తిరంగా కార్యక్రమం..



టైమ్స్ ఆఫ్ వార్త-చింతకాని

హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు ఈరోజు నాగులవంచ గ్రామం రామాలయం సెంటర్ వద్ద ఉన్నటువంటి జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం వద్ద విగ్రహాన్ని శుభ్రం చేసి గాంధీగారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు కొండా గోపి తో పాటు, 99వ బూత్ అధ్యక్షులు బల్లి పిచ్చారావు మరియు యువకులు పాల్గొన్నారు.

# తుంగతుర్తి తాసిహోల్దార్ కార్యాలయంలో బిందెలతో మహిళలు నిరసన





టైమ్స్ అఫ్ వార్త-సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజువెంకన్న)

తుంగతుర్తి తాహసిల్దార్ కార్యాలయంలో సోమవారం ఖాళీ బిందెలతో మహిళలు నిరసన తెలిపారు. తుంగతుర్తి 4వార్డ్ లో త్రాగునీరు రావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.సిపిఐ మండల కార్యదర్శి కోట రామస్వామి ఆధ్వర్యంలో తాహోసిల్దారు కాటమయ్యను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో గోపగాని త్రివేణి, కొండ నాగమ్మ,గోపగాని సోమలక్ష్మి, కొండ నాగమ్మ, కొండ వెంకన్న, రామగిరి వెంకన్న,నాగమ్మ, రజిత పాల్గొన్నారు.

# తుంగతుర్తిలో ముత్యాలమ్మకు బోనమెత్తిన మహిళలు



టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి

తుంగతుర్తి మండల కేంద్రంలో ప్రతి సంవత్సరం ఆనవాయితీగా శ్రావణమాసంలో గ్రామ దేవత అయినటువంటి ముత్యాలమ్మకు బోనం వండి కుండకు పసుపు కుంకుమల బోట్లతో పూదించి అమ్మవారికి బోనం వండి మా పిల్లలను పెద్దలను చల్లగా దీవించి మా పాడి పంటల ను కాపాడాలి తల్లి అని ముత్యాలమ్మ గుడి చుట్టూ డప్పు చప్పులతో మూడు ప్రదర్శనలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.

# పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే పోచారం, ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజ్

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం బీర్కూరు మండలం కిష్టాపూర్ గ్రామంలో సోమవారం జరిగిన అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ శాసన సభాపతి, మాజీ మంత్రి, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి , రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ శ్రీ కాసుల బాలరాజు .ప్రాథమిక పాఠశాలలో రూ. 20 లక్షలతో నూతనంగా నిర్మించిన అదనపు తరగతి గదులు, రూ. 9 లక్షలతో నిర్మించిన అంగన్వాడీ భవనాలను ప్రారంభించి, గ్రామంలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించిన పోచారం , బాలరాజు .ఈసందర్భంగా జరిగిన గ్రామ సభలో పోచారం మాట్లాడుతూ.తల్లిదండ్రులు జన్మనిస్తే, జ్ఞానాన్ని ఇచ్చే వారు గురువులు.విద్య తోనే మనిషికి అభివృద్ధి.బాన్సువాడ నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించడానికి గత ఆరు ఏళ్ళలో రూ.50 కోట్లతో 350 నూతన భవనాలు, అదనపు తరగతి గదులు మంజూరు చేశాను.రూ. 12 కోట్లతో 110 అంగన్వాడీ భవనాలు నిర్మించాం. నేను 1994 మొదటిసారి శాసనసభ్యుడు అయినప్పుడు బాన్సువాడ నియోజకవర్గంలో ఒక్కటే జూనియర్ కాలేజీ ఉండేది. ఇప్పుడు అన్ని కాలేజీలు కలిపి ముప్పై అయినవి.మౌలిక సదుపాయాలు కల్పించడం నా బాధ్యత, విద్య నేర్పించడం గురువుల బాధ్యత.ఈ అవకాశాలను ఉపయోగించుకుని విద్యార్థులు ఉన్నత స్థితికి ఎదగాలి.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తూ నిధులనుకేటాయిస్తున్నారు.బాన్సువాడ నియోజకవర్గంలో పాఠశాలల అభివృద్ధి కోసం రెండు కోట్ల రూపాయలు మంజూరు చేశారు.అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్లు, వైట్ రేషన్ కార్డుల మంజూరుపై త్వరలోనే ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది.డబుల్ బెడ్రూంనిర్మాణానికిసంబంధించిన పెండింగ్ బిల్లులు త్వరలోనే అందుతాయి.ఇళ్ళు లేని పేదలకు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ఇంటిని మంజూరు చేస్తుంది. బాన్సువాడ నియోజకవర్గానికి మొదటి విడతలో 3500 ఇండ్లు మంజూరు అయ్యాయి.ఈ పథకంలో ఒక్కో ఇంటికి అయిదు లక్షల రూపాయలను నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో వేస్తారు. ప్రజాప్రతినిధులు, నాయకులు నిజాయితీగా ఉండి అర్హులైన పేదవారికి మాత్రమే ఇండ్లను కేటాయించాలి.నిజాంసాగర్ ఆయకట్టులోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించడానికి ప్రధాన కాలువతో పాటుగా డిస్ట్రిబ్యూటర్ లకు కూడా లైనింగ్ చేయించాను. ఈ ఏడాది నిజాంసాగర్ ప్రాజెక్టులో నీళ్ళు తక్కువగా ఉన్నాయి. అయినా ఎన్ని ప్రయత్నాలు చేసైనా వానాకాలం పంటలను బతికిస్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రభుత్వ అధికారులు, గ్రామస్తులు, తదితరులు, పాల్గొన్నారు.

# తుంగతుర్తి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో లోపించిన పారిశుధ్యం


## పేరుకే నియోజకవర్గం అభివృద్ధికి మాత్రం శూన్యం

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి



తుంగతుర్తి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పారిశుధ్యం లోపించింది.ఎంపీడీవో ఆఫీస్,ఎంఈఓ ఆఫీస్,అగ్రికల్చర్ ఆఫీస్,వెలుగు ఆఫీస్ లు , ఇందులోనే ఉన్న నిత్యం అధికారులు తిరిగే ప్రాంతం లో మురుగునీరు చేరి అవి బయటకి వెళ్లక చెత్తాచెదారంతో దోమలతో స్థానిక ప్రజలు ఆఫీసులకు వచ్చే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. స్థానిక ప్రజలకు వర్షాకాలం కావడంతో సీజనల్ వ్యాధులు బారిన పడే అవకాశం ఉంటుంది.తేలికపాటి వర్షానికి మురుగునీరు తో దుర్గంధం వాసన వస్తుంది.స్థానిక ప్రజలు ఎన్నోసార్లు విన్నవించిన అధికారులు పట్టించుకోలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# షీ టీమ్స్ మహిళ భద్రతల కోసమే..



టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిది

మెదక్ జిల్లా మెదక్ జిల్లా పట్టణ కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ముందు జరిగిన మహిళల ధర్నా కార్యక్రమంలో మహిళలను ఉద్దేశించి మహిళల భద్రత కోసం షీ టీమ్స్ పనిచేస్తున్నాయని ఎవరైనా అనుకోకుండా వేధింపులకు పాలు పడితే వారిపై కఠిన చర్యలు తీసుకోవడానికి కూడా వెనుకడబమని షీ టీం మీ యొక్క ప్రత్యేకతను మహిళలకు వివరించారు,ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఏ ఎస్ఐ రుక్సానా,షీ టీమ్స్ కానిస్టేబుల్విజయ్ ప్రమీల, మెదక్ కలెక్టరేట్ కార్యాలయం ముందుషీ టీమ్స్ పై అవగాహన సదసు నిర్వహించారు చాపల సమయంలో 100 నెంబర్ కి ఫోన్ చేయాలని లేని పక్షంలో 87126 57963 నంబర్ కి సంప్రదించాలని సూచించారు

# మెదక్ లో హార్గర్ తిరంగా కార్యక్రమం

## మెదక్ జిల్లా బీజేపీ మహిళా మోర్ఛ ఆధ్వర్యంలో



టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిది

మెదక్ జిల్లాలో పట్టణ కేంద్రంలో హర్గర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా రాష్ట్రమహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పా రెడ్డి ఆదేశాల మేరకు ఈరోజు మెదక్ జిల్లాలో మహిళా మోర్చా అధ్యక్షురాలు బెండవీణ ఆధ్వర్యంలో రాందాస్ చౌరస్తా నుండి రామాలయం గుడి వరకు రాలి నిర్వహించడం జరిగింది ఇందులో మహిళలందరూ కూడా దేశభక్తితో ర్యాలీ లో పాల్గొనడం జరిగింది దానిలో పాల్గొన్న మహిళలందరికీ కూడా ధన్యవాదాలు జిల్లా అధ్యక్షురాలు బెండవీన జిల్లా ప్రధాన కార్యదర్శి లు సంగీత, మల్లికా, రాజ్యలక్ష్మి ప్రవళిక, మంజుల, తదితరులు పాల్గొన్నారు

TIMES OF VARTHA (13-08-24)M_times of varha main (13-2).qxd 8/13/2024 6:45 AM Page 6





## 91-92 పూర్వవిద్యార్థులు పాఠశాలకు మెటీరియల్ బహుకరణ



టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో 91-92 ఎస్ ఎస్ సి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో బాలుర ఉన్నత పాఠశాలకు టేబుల్స్,కార్పెట్స్,స్టేజి బ్యాగ్రౌండ్ మెటీరియల్స్ పాఠశాల ఉపాధ్యాయులు రమాదేవి కి సోమవారం అందజేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో జక్కిడి వెంకట్ రెడ్డి,ఉప్పల శ్రీనివాసులు,జక్కిడి చంద్రా రెడ్డి,దేశగోని కృష్ణ,గూడూరు ఇంద్ర సేనారెడ్డి, ఎండి ఫెరోజు ఖురేషి,మహేశ్వరం సంజీవ,ఎర్రోళ్ల గాలయ్య,చిలివేరు అంజయ్య,దూసరి నారాయణ,పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## రసవత్తరంగా ఇండిపెండెన్స్ డే షటిల్ బ్యాడ్మింటన్ టోర్నీ

### టోర్నీ ఛాంపియన్లుగా గంగ దాస్, రాజలింగం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నిజామాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జర్నలిస్టుల షటిల్ బ్యాడ్మింటన్ టోర్నీ రసవత్తరంగా సాగింది. నిజామాబాద్ ఆఫీసర్స్ క్లబ్ లో ఈ టోర్నీ నిర్వహించారు. ఇందులో భాగంగా ఎనిమిది జట్లు ఈ టోర్నీలో పోటీ పడగా మొదటి మ్యాచ్ లో చింతల గంగదాసు, రాజలింగం జోడి దశరథ్, శ్రీనివాసు పై 10 - 21 పాయింట్ల తేడాతో గెలిచింది. రెండవ మ్యాచ్లో కే. సందీప్, సంజీవరెడ్డి ల జోడి పై సుభాష్ వాగ్మారే, బి. సంజీవ్ ల జోడి 17 - 21 పాయింట్ల తేడాతో గెలిచింది. మూడవ మ్యాచ్ లో యాసీన్ అలీ, వి. శ్రీనివాస్ జోడి పై కేసు రాజేష్, సిరిగాద ప్రసాద్ ల జోడి 01 - 21 పాయింట్ల తేడాతో గెలుపొందింది. అదేవిధంగా ఎన్. శ్రీనివాస్ రెడ్డి, బి. శ్రీకాంత్ జోడి పై భానుతేజ గౌడ్, రాజ్ కుమార్ ల జోడి 09 - 21 తేడాతో గెలిచింది. ఇక మొదటి సెమి ఫైనల్ మ్యాచ్ లో చింతల గంగాదాస్, రాజలింగంల జోడి బి. సంజీవ్, సుభాష్ వాగ్మారే జోడి పై 14 - 21 తేడాతో విజయం సాధించి ఫైనల్ కు చేరుకుంది. మరోవైపు నుంచి రెండో సెమీఫైనల్ మ్యాచ్ లో కేసు రాజేష్, సిరిగాద ప్రసాద్ ల జోడి పై భాను తేజ గౌడ్, రాజ్ కుమార్ ల జోడి 15 - 21 పాయింట్లు తేడాతో విజయం సాధించి ఫైనల్ కు ప్రవేశించింది. ఇక తుది పోరులో చింతల గంగాధర్, రాజలింగం వర్సెస్ భానుతేజ గౌడ్, రాజ్ కుమార్ జోడి మధ్య జరిగింది. వరుస విజయాలతో ఫైనల్ కు చేరిన ఈ రెండు జోడీల మధ్య జరిగిన మ్యాచ్ ఉత్కంఠ భరితంగా సాగింది. టోర్నీ నియమ నిబంధనల ప్రకారం నిర్ణయించిన 21 పాయింట్ల ఈ మ్యాచ్ లో భాను తేజ గౌడ్, రాజ్ కుమార్ ల జోడి కేవలం 9 పాయింట్లు సాధించగా చింతల గంగాదాస్, రాజలింగం ల జోడి 21 పాయింట్లతో ఘన విజయం సాధించి టోర్నీ ఛాంపియన్లుగా నిలిచారు. ఈ టోర్నీలో గెలుపొందిన విజేతలకు ఈనెల 15న జరుపుకునే స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో బహుమతుల ప్రధానం చేయనున్నారు. ఈ మ్యాచ్ లకు చింతలపాటి జయపాల్, కొట్టూర్ శ్రీనివాస్ టోర్నీ నిర్వాహకులుగా వ్యవహరించగా రతన్ రెడ్డి, అరుణ్, సుభాష్, సందీప్, శ్రీనివాస్ రెడ్డి, దశరథ్ తదితరులు సహకారం అందించారు.

## ఆగస్టు 16న శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల ఆవరణలో సామూహిక వరలక్ష్మీ వ్రతం..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాల ఇంగ్లీష్ మీడియం ఆవరణలో ఆగస్టు 16 సామూహిక వరలక్ష్మీ వ్రతాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రధాన ఆచార్యులు నాగిరెడ్డి సోమవారం ఒక ప్రకటన పేర్కొన్నారు సామూహిక వరలక్ష్మీ వ్రతంలో పాల్గొని దంపతులు పసుపు, కుంకుమ, గంధము, పువ్వులు, బియ్యము, అగర్బత్తి, హారతి, కర్పూరం, కొబ్బరికాయ, కలశం చెంబు, అరటి పళ్ళు, హారతి పళ్లెం, వెంట తీసుకొని రావాలని ఆయన పేర్కొన్నారు. సామూహిక వర లక్ష్మీ వ్రతంలో పాల్గొనే దంపతులు ముందుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు.

## భూ కబ్జాలపై ఆర్డీవోకు వినతి..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

బాన్సువాడ పట్టణంలో కల్కి చెరువు నుంచి సోమేశ్వరం వరకు 66 ఫీట్ల పానాది హద్దులను ఏర్పాటు చేయాలని సోమవారం బిజెపి నాయకుల ఆధ్వర్యంలో బాన్సువాడ ఆర్డిఓ రమేష్ రాథోడ్ కు కార్యాలయంలో కలిసి వినతి పత్రం సమర్పించారు .బాన్సువాడ పెద్ద ఫూల్ వాగు కబ్జాకు గురైందని పేర్కొన్నారు. ఆక్ర మణకు గురైన భూములను సర్వే చేసి, కబ్జా చేసి అమ్ముకున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిని అభివృద్ధి చేస్తాం..



మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు

టైమ్స్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

వంద పడకల ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేస్తానని మెదక్ పార్లమెంటు సభ్యుడు మాధవనేని రఘునందన్ రావు అన్నారు. సోమవారం దుబ్బాక పట్టణ పరిధిలోని ఉన్న వంద పడకల ఆసుపత్రిని మెదక్ పార్లమెంటు సభ్యుడు మాధవనేని రఘునందన్ రావు ఆకస్మికంగా తనిఖీ చేసి చికిత్స పొందుతున్న పేషెంట్లతో,ఓపి పేషెంట్లతో ముచ్చటిస్తూ ఆరోగ్య బాగోగులు తెలుసుకున్నారు ఆసుపత్రిలో వైద్య సేవలు ఏలా అందిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ....సీజనల్ వ్యాధుల ప్రభావం తో పేషట్ల సంఖ్య గణనీయంగా పెరిగిందని అన్నారు. ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న ఫోస్టులను త్వరలోనే రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ దృష్టికి తీసుకెళ్లి ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడానికి కృషి చేస్తా అన్నారు. అవసరమైతే రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రినే ఆసుపత్రిని తనిఖీ చేయడానికి దుబ్బాక ఆసుపత్రికి తీసుకొచ్చి సంబంధిత డాక్టర్లును సైతం తీసుకోస్తాన్నారు. వంద పడకల ఆసుపత్రికి వచ్చే రోగులకు అంబులెన్స్ అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో తను మొదటి సారి దుబ్బాక ఎమ్మెల్యే గా గెలిచిన అనంతరం తన సొంత నిధులతోఅంబులెన్స్ సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు.ఇటీవల జరిగిన ఎన్నికల సందర్భంగా ఎలక్షన్ కోడ్ నేపథ్యంలో తాను డొనేట్ చేసిన అంబులెన్స్ వాహనానికి తన ఫోటో ను తొలగించడం జరిగిందన్నారు. తను డొనేట్ చేసిన అంబులెన్స్ వాహనానికి మళ్ళీ త్వరలోనే తన ఫోటో స్టిక్కర్ ను వెయ్యాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అలాగే రోగులకు మరింత అందుబాటులో ఉండటానికి మరో అంబులెన్స్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డా,హేమరాజ్ సింగ్ తో ఆయన మాట్లాడి ఆసుపత్రి సమస్యలు అడిగి తెలుసుకుని, ప్రతిరోజు ఎంత మందికి వైద్య సేవలు అందిస్తున్నారు. సాధారణ ప్రసవాలు, సిజేరియన్ ప్రసవాలు ఎన్ని జరుగుతున్నాయని ఆరాతీశారు. డయాలసిస్ సేవలను ఎంత మంది సద్వినియోగం చేసుకుంటున్నారని తెలుసుకున్నారు.సీజనల్ వ్యాధుల పట్ల ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది అప్రమత్తం ఉండాలని వైద్యానికి వచ్చే పేషెంట్లకు సరైన వైద్యం అందించి ఆసుపత్రికి మంచి పేరు తేవాలని మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు అన్నారు. అనంతరం ఆసుపత్రి వైద్యలను, సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అంబటి బాలేష్ గౌడ్, అసెంబ్లీ కన్వీనర్ ఎస్.ఎన్.చారి, కౌన్సిలర్ మట్ట మల్లారెడ్డి, పట్టణ అధ్యక్షుడు కిష్టమ్మ సుభాష్ రెడ్డి, దూలం వెంకట్ గౌడ్, సుంకోజి ప్రవీణ్ కుమార్, కిష్టమ్మ గారి రమేష్ రెడ్డి, రమణారెడ్డి, నేహాల్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## బంగ్లాదేశ్ లో హిందువులపై జరిగిన మారణకాండ నిరసిస్తూ బాన్సువాడ బంద్..

### బంద్ సందర్భంగా పోలీసుల బందోబస్తు.




టైమ్స్ ఆఫ్ వార్త- బాన్సువాడ

బంగ్లాదేశ్లో హిందువుల పై జరిగిన మారణకాండను నిరసిస్తూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువులను కాపాడాలంటూ బాన్సువాడ పట్టణంలో సోమవారం బందుకు పిలుపునిచ్చిన హిందూ ఐక్యవేదిక. బాన్సువాడ పట్టణంలో హిందువులు శాంతియుత ర్యాలీ, స్వచ్ఛందంగా వ్యాపార సముదాయాలు మూసివేసి, పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొన్న వ్యాపారస్తులు. యువత, విద్యార్థులు, బంగ్లాదేశ్ లో ఒక వర్గం ఉద్దేశపూర్వకంగా హిందువులపై ,ముఖ్యంగా మహిళల పట్ల అవలంబిస్తున్న తీరును హిందూ ఐక్యవేదిక ప్రతినిధులు తీవ్రంగా మండిపడ్డారు. బంగ్లాదేశ్లో మహిళల పట్ల కొంతమంది హత్యాచారాలకు పాల్పడడం, వారిని ఉరివేసి చంపడం లాంటి సంఘటనలు జరుగుతుంటే, కేంద్ర ప్రభుత్వం స్పందించడం లేదంటూ హిందూ ఐక్యవేదిక ఆరోపించింది. ఈ విధంగానే కొనసాగితే భారతదేశంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొని అవకాశాలు కనిపిస్తున్నాయి. తక్షణమే భారత ప్రభుత్వం స్పందించి ఈ విషయంపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందంటూ హిందూ ఐక్యవేదిక ప్రతినిధులు ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి విజ్ఞప్తి చేశారు .ఈ కార్యక్రమంలో హిందూ సంఘాల ఐక్యవేదిక ప్రతినిధులు, తదితరులు, పాల్గొన్నారు.

### కొవ్వొత్తుల ప్రదర్శన, మౌనం....

విద్యార్థుల ఆందోళన ముసుగులో బంగ్లాదేశ్ హిందువులపై మాత్రమే జరుగుతున్న అరాచకాలను, మరణకాండను, దురాక్రమణల ను నిరసిస్తూ సోమవారం రాత్రి హిందూ సంఘాల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. బాన్సువాడ పట్టణంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తారో ప్రారంభమైన కొవ్వొత్తుల ర్యాలీ తాడుకోల్ చౌరస్తా ఇందిరాగాంధీ విగ్రహం వరకు కొనసాగింది. ఈ సందర్భంగా హిందూ సంఘాల ప్రతినిధులు బాంగ్లాదేశ్ మరణకాండ కు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదించారు. బంగ్లాదేశ్ మరణకాండలో ప్రాణాలు అర్పించిన హిందువుల ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ హిందూ సంఘాల ప్రతినిధులు, హిందూ బంధువులు, తదితరులు, పాల్గొన్నారు.

## కూకట్ పల్లి, జగద్గిరిగుట్ట పరిసర ప్రాంత ప్రజలకు శుభవార్త...

### నూతనంగా రెండు కొత్త మెట్రో డిలక్స్ బస్సులు..

### ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి... డిపో డిఎం డి హరి




టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్పల్లి డిపో కు నూతనంగా రెండు కొత్త మెట్రో డిలక్స్ బస్సులు రావడం జరిగింది.
ఈ బస్సులు జగద్గిరిగుట్ట నుండి సికింద్రాబాద్ కు ప్రతి గంటకు ఒకటి నడుపబడును. కావున ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నము. ఉదయం:జగద్గిరిగుట్ట నుండి మొదటి బస్సు ,07:00 చివరి బస్సు:19:00 సికింద్రాబాద్ నుండి రాత్రి 08:10 కి చివరి బస్సు కలదు. ప్రతి గంటకు ఒక బస్సు కలదు. కూకట్పల్లి డిపో డిఎం డి హరి తెలిపారు...

## తగళ్లపల్లి గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలి



టైమ్స్ ఆఫ్ వార్త-మంచిర్యాల జిల్లా ప్రతినిధి

జిల్లాలోని కాసిపేట మండలం కోనూరు గ్రామపంచాయతీ పరిధిలోని తగళ్లపల్లి గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలని బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు సూరం సంపత్ కుమార్, గ్రామ యువకుడు రమేష్ డిమాండ్ చేశారు ఈ మేరకు సోమవారం గ్రామంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంపత్, రమేష్ లు మాట్లాడుతూ, గతంలో బిఆర్ఎస్ బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, ఓట్ల సమయంలో గ్రామానికి రోడ్డు వేస్తానని హామీ ఇచ్చి మరిచారని, ప్రస్తుత బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు సైతం గ్రామానికి రోడ్డు నిర్మాణం చేస్తానని హామీ ఇచ్చారని, ఇప్పటివరకు హామీని అమలు చేయలేదని ఆరోపించారు. కోనూరు గ్రామపంచాయతీలో తగళ్లపల్లి గ్రామంలో ప్రత్యేక అధికారి పేరుకు మాత్రమే ఉన్నారని, గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ, వీధిదీపాలు లేకపోవడం, తదితర అనేక సమస్యలు నెలకొన్న పట్టించుకునే నాధుడే కరువయ్యారని ఆరోపించారు. బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఇచ్చిన మాట ప్రకారం రోడ్డు నిర్మించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో బిజెపి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శులు ప్రసన్న, బాలరాజ్, మండల ఉపాధ్యక్షులు పెద్దపల్లి శంకర్, కిరణ్, బీజేవైఎం నాయకులు విష్ణువర్ధన్, బిజెవైఎం మండల అధ్యక్షుడు తిరుపతి, బిజెపి నాయకులు మల్లేష్, గ్రామ యువకులు అక్కల రమేష్, పనాస సురేందర్, నల్ల శ్రీనివాస్ ,చింతం శేఖర్, గోపతి చందు, అక్కల సత్తయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలి

### బాలవికాస కో-ఆర్డినేటర్ పిట్టల రాణి

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:



ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించి, సీజనల్ వ్యాధులు ప్రభలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని బాలవికాస ఏరియా కో-ఆర్డినేటర్ పిట్టల రాణి సూచించారు. సోమవారం వర్ధన్నపేట పట్టణంలోని న్యూ ఇండియా చర్చ్ ఆఫ్ గాడ్ చర్చ్ ప్రాంగణంలో బాలవికాస స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మినరసింహ ఆసుపత్రి వారి సహకారంతో మెగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులను పంపిణీ చేశారు. అనంతరం బాలవికాస సంస్థ ఏరియా కో-ఆర్డినేటర్ పిట్టల రాణి మాట్లాడుతూ...సామాజిక స్పృహతో గ్రామాల్లో ప్రజలకు వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ శిబిరంలో 200 మందికి పైగా వైద్య పరీక్షలు చేసుకున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు నిఖత్, ఆసుపత్రి పిఆర్వో సుభాష్, పాషా, సిస్టర్స్ ప్రసన్న, కృష్ణవేణి, బాలవికాస ప్రతినిధులు ఫాతిమా, స్వాతి, అనురాధ, చందన తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనం వికటించి 24 మంది విద్యార్థులకు అస్వస్థత

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం కల్హేర్ మండల పరిధిలోని బీబీపేట జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో మధ్యాహ్న భోజనం వికటించి 24 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ఉడికీఉడకని గుడ్లు, నీళ్లచారు, కచ్చపక్కా అన్నం తినడం వల్లే ఈ సంఘటన జరిగిందని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆవేధన వ్యక్తం చేశారు. బాధిత విద్యార్థులను 108 అంబులెన్స్లో ఖేడ్ ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందించారు. 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు 114 మంది విద్యనభ్యసిస్తున్నారు. కాగా సోమవారం 92 మంది విద్యార్థులు హాజరు కాగా మధ్యాహ్నం భోజనం తిని 24 మంది అస్వస్థతకు గుర య్యారు. బీబీపేట జడ్పిహెచ్ఎ స్లో సోమవారం మధ్యాహ్న భోజనం వికటించి 24 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైన సంఘటనపై స్పందించిన జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వ ర్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆర్.నర్సింగ్ను విధుల నుంచి సస్పెండ్ చేసినట్లు తెలిసింది.



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
13-08-2024


## ప్రభుత్వం జర్నలిస్టు యోగి రెడ్డి కుటుంబాన్ని ఆదుకోవాలి

టైమ్స్ఆఫ్ వార్త-ఐనవోలు:



హనుమకొండ జిల్లాలో జర్నలిస్టు యోగి రెడ్డి, తన కూతురు ఆద్యారెడ్డి ఆత్మహత్య చేసుకున్న సంఘటన తెలంగాణ సమాజాన్ని విస్మయ పరిచింది. జర్నలిస్ట్ యోగి రెడ్డి కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని ఐనవోలు జీఎంపీఎస్ మండల కార్యదర్శి నల్లబెట్టా చిన్న రాజు యాదవ్ డిమాండ్ చేశారు. ఆగస్టు 9వ తేదిన ఆత్మహత్య చేసుకున్న జర్నలిస్ట్ యోగి రెడ్డి ఆర్థిక పరిస్థితులు తట్టుకోలేక కూతురితో సహా ఆత్మహత్య చేసుకున్న ఘటన, వారి భౌతిక దేహాలను ఉంచడానికి స్వంత ఇల్లు లేకపోవడం, కిరాయి ఇంట్లో వారి మృతదేహాలను ఉంచడానికి ఇంటి యజమానులు అంగీకరించకపోవడంలాంటి సంఘటన చాలా బాధాకరమన్నారు. యోగిరెడ్డీ ఎన్నో ప్రజా సమస్యలపై కలమునే ఆయుధముగా చేసుకొని తన గళాన్ని వినిపిస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకు వచ్చారు. సామాజిక కార్యకర్తలకు అండగా, వారి పోరాటాలకు దిక్సూచిలా నిలబడుతూ పలు సూచనలు, సలహాలను అందించేవారని స్మరించుకున్నారు. నిరుద్యోగులకు అండగ నిలిచిన జర్నలిస్టుకు ఇలాంటి దుస్థితి రావడం చాలా బాధాకరం. తక్షణమే ప్రభుత్వం స్పందించి వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, రూ.50,00000 లక్షల రూపాయల ఎక్సగ్రెసియా, డబుల్ బెడ్రూమ్ ఇల్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## 10 రోజులైనా 'సుంకిశాల'పై చర్యలేవి?

(మొదటి పేజీ తరువాయి)..



గతంలో జలమండలి చేపట్టిన హడ్కో తాగు, మురుగునీటి ప్రాజెక్టు, 21 చోట్ల ఎస్టీపీ పనులు సీసీ కెమెరాల పర్యవేక్షణలో జరిగాయి. సీసీ కెమెరాలను ఖైరతాబాద్ ప్రధాన కార్యాలయంలోని సెంట్రల్ సర్వర్‌కు అనుసంధానం చేసి ప్రాజెక్టు డైరెక్టర్, ఎండీలు పర్యవేక్షించారు. సుంకిశాల ప్రాజెక్టు పనుల్లో మాత్రం అధికారులు ఇవేవీ చర్యలు తీసుకోలేదు. దీంతో ఘటన జరిగిన తర్వాత మళ్లీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా దిద్దుబాటు చర్యలకు జలమండలి ఉపక్రమించింది. త్వరలోనే సుంకిశాల తాగునీటి ప్రాజెక్టు పనులు జరుగుతున్న ప్రాంతాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని అధికారులు సూత్రప్రాయంగా నిర్ణయించారు.

## కవితకు బెయిల్ నిరాకరణ



(మొదటి పేజీ తరువాయి)..

50 మందిని నిందితులుగా పేర్కొన్నాయని, అందులో కవిత మాత్రమే మహిళ అని ఆమె తరుపు సీనియర్ న్యాయవాదులు గతంలో ఢిల్లీ హైకోర్టులో వాదిం చారు. మహిళలకు కొన్ని ప్రత్యేక వెసులుబాట్లను చట్టాలు కల్పించాయని తెలిపారు. వాటన్నింటినీ పరిగణనలోకి తీసుకుని కవితకు బెయిల్ ఇవ్వాలన్నారు. ఈ నేపథ్యంలో దర్యాప్తు సంస్థల తీరును ఆమె తరుపు న్యాయవాది తప్పుబట్టారు. కవిత విషయంలో దర్యాప్తు సంస్థలు మొదటి నుంచీ చట్టాలను ఉల్లంఘిస్తూనే ఉన్నాయని, అరెస్టు సమయంలో కనీస నిబంధనలు పాటించలేదని, మహిళలకు ప్రత్యేక రక్షణలు ఉన్నాయని వాటి కింద కవితకు బెయిల్ ఇవ్వాలని కవిత తరఫున సీనియర్ న్యాయవాదులు వినిపించిన వాదనలను హైకోర్టు పరిగణనలోకి తీసుకోలేదు.

## టాప్-5లోకి భారత్



**న్యూఢిల్లీ :** పారిస్ ఒలింపిక్స్‌లో అద్భుతంగా రాణించి కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నా భారత హాకీ టీమ్(పురుషులు) రెండు స్థానాలు మెరుగుపరుచుకుని ఐదో స్థానానికి ఎగబాకింది. సోమవారం ఇంటర్నేషనల్ హాకీ ఫెడరేషన్ ర్యాం కింగ్స్ విడుదల చేసింది. ఈ ర్యాంకింగ్స్ పట్టికలో భారత్ 5వ స్థానంలో నిలిచింది. ఒలింపిక్స్ ముందు 7వ స్థానంలో ఉన్న భారత్ ఏకంగా రెండు స్థానాలు మెరుగుపరుచుకుంది. తాజాగా ముగిసిన విశ్వ క్రీడల్లో స్వర్ణంతో మెరిసి నెథర్లాండ్స్ అగ్ర స్థానంలో నిలువగా.. రజకం సాధించిన జర్మనీ రెండో స్థానంలో కొనసాగుతోంది. ఇంగ్లండ్, బెల్జియం జట్లు వరుసగా మూడు, నాలుగు స్థానాల్లో నిలిచాయి.

# అవసరమైతే నన్ను ఉరేసుకోండి



**కోల్‌కతా :** ఆర్‌బి కార్ ఆసుపత్రి డాక్టర్ హత్య కేసును పోలీసులు ఆదివారం (18) నాటికి పరిష్కరించని పక్షంలో హత్య దర్యాప్తు బాధ్యతను సిబిఐకి తన ప్రభుత్వం అప్పగిస్తుందని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సోమవారం ప్రకటించారు. ఒక ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ఈ కేసు ను విచారించాలని తాను కోరుకుంటున్నట్లు కూడా మమ త తెలియజేశారు. 'పోలీసులు దీనిని ఆదివారం నాటికి పరిష్కరించలేకపోతే కేసును సిబిఐకి అప్పగిస్తాం. అయితే, కేంద్ర దర్యాప్తు సంస్థ విజయం రేటు చాలా తక్కువగా ఉంది' అని మమత కోల్‌కతాలో దివంగత డాక్టర్ నివాసం సందర్శన అనంతరం విలేకరులతో చెప్పారు. ఇది ఇలా ఉండగా, ఆ మహిళా డాక్టర్ హత్యాచారంపై సిబిఐ దర్యా ప్తు కోరుతున్న కనీసం మూడు పిల్‌లను కలకత్తా హైకోర్టు మంగళవారం విచారించనున్నది. ఈ కేసు దర్యాప్తు బాధ్యతను సిబిఐకి బదలాయించాలని కోరుతూ కనీసం మూడు పిల్‌లను హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి టిఎస్ శివజ్ఞానం నేతృత్వంలోని ధర్మాసనం ముందు దాఖలయ్యాయి. పిల్‌లను, దీనికి సంబంధించిన ఏవైనా ఇతర పిటిషన్లను మంగళవారం విచారణకు చేపడతామని బెంచ్ తెలియజేసింది. బెంచ్‌లో న్యాయమూర్తి హిరణ్మయ్ భట్టాచార్య కూడా ఉన్నారు. మహిళా డాక్టర్ మృతదేహం ఆసుపత్రిలోని సెమినార్ హాల్‌లో శుక్రవారం కనిపించింది. హత్యకు ముందు ఆమెపై లైంగిక అత్యాచారం జరిగిందని ప్రాథమిక అటా ప్సీ నివేదిక సూచించింది. ఈ హత్య సందర్భంగా ఒక వ్యక్తిని కోల్‌కతా పోలీసులు అరెస్టు చేశారు.

### వారం రోజుల గడువు దేనికో?: జూడాల ప్రశ్న

ఒక పోస్ట్ గ్రాడ్యుయేట్ ట్రెయినీపై హత్యాచారం కేసు పరిష్కారానికి ఏడు రోజుల గడువును పశ్చిమ బెంగాల్ ముఖ్య మంత్రి మమతా బెనర్జీ ఎందుకు ఇచ్చారని కోల్‌కతాలో ఆర్‌జి కార్ వైద్య కళాశాల, ఆసుపత్రి జూనియర్ డాక్టర్లు సోమవారం ప్రశ్నించారు. తమ డిమాండ్లు నెరవేరే వరకు తాము సమ్మె కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు. ఈ కేసుపై పారదర్శక దర్యాప్తునకు మమత వాగ్దానం చేసినప్పటికీ దర్యాప్తులో జాప్యాన్ని నిరసనకారులు విమర్శించారు. న్యాయ విచారణ జరిపించాలని, దోషులకు మరణ శిక్ష విధించాలని, బాధితురాలి కుటుంబానికి సముచిత నష్టపరిహారం అందజేయాలని వారు కోరారు. దర్యాప్తు గురించి వినవస్తున్న వదంతుల విషయమై కోల్‌కతా పోలీసులు క్షమాపణ చెప్పాలని, ఆసుపత్రి సీనియర్ అధికారులను అందరినీ తొలగించాలని, వారి వేరే చోట బాధ్యతలు అప్పగించరాదని కూడా వారు కోరారు. పోలీసులు ఆదిలో దీని ని ఆత్మహత్యగా అనుమానించారు. కానీ ఆ తరువాత తమ వైఖరి మార్చుకున్నారు. 'దర్యాప్తును ఆదివారం వరకు ఎం దుకు జాప్యం చేస్తున్నారు? దర్యాప్తు పట్ల మేము అసంతుష్టితో ఉన్నాం. మా డిమాండ్లు సుస్పష్టం. ఈ వ్యవహారంపై న్యాయ విచారణను, దోషులకు మరణ శిక్షను కోరుతున్నాం. డాక్టర్ కుటుంబానికి పరిహారం చెల్లించాలి. దర్యాప్తునకు సంబంధించిన వదంతులపై కోల్‌కతా పోలీసులు క్షమాపణ చెప్పాలని కూడా కోరుతున్నాం' అని ఆందోళనకారుడైన జూనియర్ డాక్టర్ ఒకరు తెలిపారు.

### కోల్‌కతాకు ఎన్‌సిడబ్లు బృందం

ఇది ఇలా ఉండగా, మహిళా డాక్టర్‌పై హత్యాచారం నేపథ్యంలో జాతీయ మహిళా కమిషన్ (ఎన్‌సిడబ్లు) నుంచి ఇద్దరు సభ్యుల బృందం సోమవారం కోల్‌కతాచేరుకున్నది. డెలినా ఖోంగ్‌దుప్ నేతృత్వంలోని ఇద్దరు సభ్యుల బృందం కేసు దర్యాప్తు చేస్తున్న అధికారులతో మాట్లాడేందుకు విమానాశ్రయం నుంచి నేరుగా లాల్‌బజార్‌లోని కోల్‌కతా పోలీస్‌శాఖ ప్రధాన కార్యాలయానికి వెళ్లింది. 'ఇది అత్యంత దురదృష్టకర సంఘటన. ఇటీవలి కాలంలో అత్యంత హీనమైన నేరాల్లో ఒకటి. ఇటువంటి ఘటనలు పశ్చిమ బెం గాల్‌లో జరుగుతున్నాయి. మేము పోలీస్ అధికారులను కలుసుకోనున్నాం,హతురాలి తల్లిదండ్రులను కూడా కలుసుకుంటాం. నేరం జరిగిన ఆసుపత్రికి ఆ తరువాత వెళతామ' ని ఖోంగ్‌దుప్ విమానాశ్రయంలో విలేకరులతో చెప్పారు.

### హత్యాచారం చేసి నిందితుడు హాయిగా నిద్రపోయాడు

కోల్‌కతా : కోల్‌కతాలోని ఆర్జీ కార్ మెడికల్ కాలే జీ, ఆసుపత్రిలో జూనియర్ డాక్టర్‌పై నిందితుడు సివిక్ వాలంటీర్ అత్యాచారానికి పాల్పడడమే కాకుండా హత్య చేసిన తరువాత తన నివాసానికి వచ్చి హాయిగా నిద్రపోయినట్టు పోలీస్‌ల దర్యాప్తులో తేలింది. ఆ తరువాత ఉదయం సాక్షాలను చెరిపివేయడానికి దుస్తులను ఉతుకుకున్నా డు. కానీ పోలీస్‌లు అతని బూట్లపై రక్తపు మరకలు ఆధారంగా నిందితుడిని గుర్తించ గలిగారు. నిందితుడు పౌర వాలంటీర్. ఆ స్పత్రితో తనకేమీ సంబంధం లేదు. కానీ ఆస్పత్రి పరిసరాలకు తరచుగా వస్తుంటాడు. ఆసుపత్రి సెమినార్ హాలులో జూనియర్ డాక్టర్‌పై అత్యాచారం, హత్య జరిగాక అర్ధనగ్నంగా ఆమె మృతదేహం శుక్రవారం ఉద యం కనిపించింది. శనివారం నిందితుని అరెస్ట్ జరిగింది.

### మొదట హత్య, తరువాత అత్యాచారం

ప్రాథమిక పోస్ట్‌మార్టమ్ నివేదిక ప్రకారం బాధితురాలి శరీరంపై అనేక గా యాలు ఉన్నాయి. కళ్ల నుంచి, నోరు, మర్మాయవాల నుంచి నెత్తురు వస్తోం ది. ఎడమ కాలిపైన, మెడ, కుడిచేయి, ఉంగరం వేలిపైన, పెదవుల పైన గా యాలు కనిపించాయి. సాక్షాల ప్రకారం జూనియర్ డాక్టర్ హత్య తరువాత అత్యాచారం జరగినట్టు తెలుస్తోందని మరో పోలీస్ అధికారి అభిప్రాయపడ్డారు. నిందితుడు సంజయ్‌రాయ్ దర్యాప్తు సమయంలో ఎలాంటి పశ్చాత్తాప పడలేదు సరికదా నిర్లక్షంగా "తనను ఉరి తీయాలనుకుంటే తీసుకోండి" అని సమాధానమిచ్చినట్టు పోలీస్ లు చెప్పారు. అతడి ఫోన్ పూర్తిగా అశ్లీల వీడియోలు ఉన్నాయి. ఆసుపత్రి ఆవరణలో సిసిటీవీ కెమెరా దృశ్యాల బట్టి శుక్రవారం తెల్లవా రు జామున 4 గంటల ప్రాంతంలో నిందితుడు ఎమర్జెన్సీ రూమ్‌లోకి ప్రవేశించినట్టు స్పష్టమైం ది. కొన్ని గంటల తరువాత అదే భవనంలో జూనియర్ డాక్టర్ మృతదేహం కనిపించింది. 23 వరకు నిందితుడికి రిమాండ్ విధించారు.

# ఐఐటి మద్రాసు నెంబర్ వన్..




### వరుసగా ఆరోసారి ఉత్తమ విద్యాసంస్థ
### వర్శిటీల్లో ది బెస్ట్ ఐఐసిసి బెంగళూరు
### ఈ క్రమంలో వరుసగా 9వ సారి
### లా లో హైదరాబాద్ నల్సార్ టాప్ 3
### ఇంజనీరింగ్ ర్యాంకుల్లో 3వ స్థానంలో హైదరాబాద్ ఐఐటి

**న్యూఢిల్లీ:** దేశంలోనే అత్యున్నత ప్రమాణాల విద్యాసంస్థల జాబితాలో మద్రాసు ఐఐటి అగ్రస్థానంలో నిలిచింది. కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ సోమవారం ఈ టాప్ ర్యాంకుల వివరాలను ప్రకటించింది. ఈ క్రమంలో టాప్ నెంబరు వన్ స్థానంలో మద్రాసు ఐఐటి నిలవడం, ఇది ఈ క్రమంలో వరుసగా తొమ్మిదోసారి కావడం కీలక పరిణామం. కాగా బెంగళూరులోని ఇండియన్ ఇనిస్టూట్ ఆఫ్ సైన్సెస్(ఐఐఎస్‌సి) వరసగా తొమ్మిదోసారి ఉత్తమ విద్యాసంస్థగా రాణించింది. జాతీయ స్థాయిలో ఉత్తమ విద్యా ప్రమాణాలను విశ్లేషించే నేషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్ 2024 పరిధిలో ర్యాంకులను కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ సోమవారం ప్రకటించారు. ర్యాంకుల గణన ప్రకటన ఇది తొమ్మిదో పర్యాయం అయింది. మొత్తం మీద సమర్థత క్రమం జాబితాలో బెంగళూరు ఐఐఎస్‌సి రెండవ స్థానంలో నిలిచింది. మూడో స్థానంలో ఐఐటి బొంబాయి, నాలుగో స్థానంలో ఐఐటి ఢిల్లీ తమ ప్రతిభను చాటుకున్నాయి. గత ఏడాది ఢిల్లీ ఐఐటి మూడోస్థానంలో నిలవగా ఈసారి ఒక్క స్థానం దిగజారింది. కాగా టాప్ టెన్ జాబితాలో ఎనిమిది ఐఐటిలు స్థానం సంపాదించుకున్నాయి. వీటిలో ఢిల్లీలోని ఎయిమ్స్ వైద్య విజ్ఞాన పరిశోధనా సంస్థ కూడా ఉంది. ఢిల్లీ జెఎన్‌యూ కూడా టాప్ టెన్‌లో ఒక్కటి అయింది. యూనివర్శిటీల విషయానికి వస్తే ఐఐఎస్‌సి బెంగళూరు తరువాత జెఎన్‌యూ తరువాతి క్రమంలో జెఎన్‌యు, జామియా మిలియా ఇస్లామియాలు ర్యాంకులు నిలబెట్టుకున్నాయి. ఐఐటిలలో తొమ్మిది వరకూ టాప్ టెన్ లిస్టులో నిలవడం ఇందులో మద్రాసు ఐఐటి నెంబర్ వన్ కావడం కీలకం. ఇక మేనేజ్‌మెంట్ కోర్సుల విద్యాసంస్థల విషయానికి వస్తే అహ్మదాబాద్ ఐఐఎం నెంబర్ వన్ అయింది. తరువాతి స్థానంలో ఐఐఎం బెంగళూరు, ఐఐఎం కోజికోడ్‌లు నిలిచాయి. మేనేజ్‌మెంట్ కోర్సుల జాబితాలో కూడా బొంబాయి, ఢిల్లీ ఐఐటిలు మొదటి పది ర్యాంకుల స్థానంలో నిలిచాయి. ఇంజనీరింగ్ విభాగంలో ఐఐటి హైదరాబాద్ 9వ స్థానంలో ఉంది.

### ఫార్మసీ కోర్సుల్లో హైదరాబాద్ సంస్థకు రెండో స్థానం

ఫార్మసీ విద్య సంబంధిత విద్యాసంస్థల్లో జామిమా హమ్‌దర్ద్ అగ్రస్థానంలో నిలవగా, రెండో స్థానంలో హైదరాబాద్‌కు చెందిన నేషనల్ ఇనిస్టూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రిసర్చ్ మెరిసింది. అయితే ఇంతకు ముందటి నెంబర్ 1 స్థానం పోగొట్టుకుంది. బిట్స్ పలానీ మూడో స్థానంలోకి వచ్చింది. కాలేజీల కేటగిరిలో ఢిల్లీ వర్శిటీకి చెందిన హిందూ కాలేజీ, మిరండా హైస్‌లు మొదటి రెండో స్థానాల్లో నిలిచాయి. మూడో స్థానాన్ని స్టీఫెన్స్ కాలేజీ దక్కించుకుంది.

### న్యాయశాస్త్రంలో హైదరాబాద్ నల్సార్ 3వ ర్యాంక్

కీలకమైన న్యాయశాస్త్రం సంబంధిత విభాగంలో హైదరాబాద్ శివార్లలోని నల్సార్ యూనివర్శిటీకి ఈసారి మూడో ర్యాంక్ వచ్చింది. మొదటి స్థానంలో బెంగళూరులోని నేషనల్ స్కూల్ ఆఫ్ ఇండియా యూనివర్శిటీ, రెండోస్థానంలో నేషనల్ యూనివర్శిటా ఢిల్లీలు నిలిచాయని మంత్రి వెలువరించిన ప్రకటనలో వెల్లడైంది. ఆర్కిటెక్చర్‌లో ఐఐటి రూర్కే నెంబర్ వన్ అయింది. రెండో స్థానంలో ఐఐటి ఖరగ్‌పూర్ తరువాతి స్థానంలో ఎన్‌ఐటి కాలికట్ నిలిచాయి. మెడికల్ కాలేజీలలో ఎయిమ్స్, పిజిఐఎంఇ చండీగఢ్, సిఎంసి వెల్లూరులు వరుసగా ర్యాంకులు తెచ్చుకున్నాయి. డెంటల్ కాలేజీల్లో సవితా ఇనిస్టూట్ ఆఫ్ మెడికల్ టెక్నికల్ సైన్సెస్ చెన్నై టాప్‌గా ఉంది. అగ్రికల్చర్ విద్యావిషయానికి వస్తే ఢిల్లీలోని ఇండియన్ అగ్రికల్చరల్ రిసర్చ్ ఇనిస్టూట్ టాప్ అయింది.

### ఓపెన్ యూనివర్శిటీల్లో ఇగ్నో ఖ్యాతి

ఈసారి విద్యాఖ్యాతి విషయంలో సార్వత్రిక విద్య విషయంలో ఇగ్నోకు తొలిస్థానం దక్కింది. తరువాతి స్థానంలో కొల్‌కతాలోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఓపెన్ వర్శిటీ తరువాతి ర్యాంక్‌లో బాబాసాహెబ్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటీ అహ్మదాబాద్‌లు నిలిచాయి. స్కిల్ వర్శిటీల జాబితాలో పుణేలోని సంబంధిత వర్శిటికి అగ్రస్థానం దక్కింది.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948289066